మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు



ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 175 | 23 శనివారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం


## హైదరాబాద్ లో టెస్లా ఇవి కార్ల షోరూం

మంత్రి శ్రీధర్ బాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ



02

## సంత్ సేవాలాల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయండి

సిఎంను కలిసి విన్నవించిన లంబాడా ప్రతినిధులు



02

## కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ ప్రకటన

ముంబయి,మే22నేషనలిస్ట్ వాయిస్

కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించనున్నట్లు శుక్రవారం ప్రకటించింది.

వివరాలు 2లో

## పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా ?



మిగతా వారికి కూడా ఈప్రయోజనం అందవద్దా
కొందరికే రిజర్వేషన్లు దక్కితే
మిగతా ప్రజలు ఏం కాను
ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల
నుంచి బయటపడేనా
ఐఎఎస్ తల్లిదండ్రుల పిల్లలకు
రిజర్వేషన్లు అవసరమా
సుప్రీం ధర్మాసనం
సంచలన వ్యాఖ్యలు


02

## డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో రోల్ మోడల్ గా తెలంగాణ

- పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా
- 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్' ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్ ను
- అనుసంధానించేలా 'ఎకో సిస్టం'

'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

02



## తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

- విద్యా కమిషన్ చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా
- విద్యారంగంలో అనేక మార్పులు సూచిస్తూ నివేదిక
- అంతలోనే రాజీనామా చేయడంపై సర్వత్రా చర్చ

02



## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణం

ఆయిల్ మార్కెట్‌లో ప్రమాదకరమైన 'రెడ్ జోన్'

02

## భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. రైతన్నలపై ఏదీ

భూ ఆక్రమణలపై ఎందుకు స్పందించడ లేదు

సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,మే22నేషనలిస్ట్ వాయిస్

కాంగ్రెస్ ప్రభుత్వానికి భూముల దోపడీ మీద ఉన్న శ్రద్ధ దేశానికి అన్నంపెట్టే రైతులపై లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు.

వివరాలు 2లో



## కిడ్నీ మార్పిడి చికిత్సల్లో నిమ్స్ ఘనత

వైద్య బృందాన్ని అభినందించిన సిఎం రేవంత్

హైదరాబాద్,మే22నేషనలిస్ట్ వాయిస్

కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఔఎఓ÷ూ) కిడ్నీ మార్పిడి చికిత్సలో దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. నిమ్స్ యూరాలజీ విభాగం ఇప్పటివరకు 2,000 కిడ్నీ ట్రాన్స్‌ఎ÷-లాంట్స్ పూర్తి చేసింది. కిడ్నీ మార్పిడిలో దక్షిణ భారత దేశంలో నిమ్స్ నంబర్ వన్‌గా నిలిచింది.

వివరాలు 2లో





## పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు

- 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం
- దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు
- విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు
- రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు వడ్డీ లేని రుణాలు
- బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

02



## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

వ్యవసాయాధార పరిశ్రమలకు రుణాలు పెంచాలి
సంప్రదాయ వ్యవసాయ రునాలకే పరిమితం కారాదు
బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల సూచన

02



మొదటిపేజీ తరువాయి

# సంత్ సేవాలాల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయండి

హైదరాబాద్,మే22నేషనలిస్ట్ వాయిస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో లంబాడ ప్రజాప్రతినిధులు కలిశారు. లంబాడీల ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరుతో 'సంత్ సేవాలాల్ కార్పొరేషన్' ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కమిషన్ నుంచి ఎస్టీ కమిషన్‌ను వేరు చేసి ప్రత్యేక హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సీఎంను కలిసిన వారిలో ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు మురళీ నాయక్, రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, తెలంగాణా గిరిజన డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ట్రైకార్) చైర్మన్ బెల్లయ్యనాయక్ ఉన్నారు.

మొదటిపేజీ తరువాయి

# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణం

న్యూఢిల్లీ,మే22నేషనలిస్ట్ వాయిస్

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ ఆయిల్ మార్కెట్ త్వరలో తీవ్ర ప్రమాదకరమైన 'రెడ్ జోన్'లోకి ప్రవేశిస్తుందని ఇంటర్‌నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ చీఫ్ ఫాతిహ్ బిరోల్ హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, వేసవి కాలంలో పెరగనున్న డిమాండ్ కారణంగా క్రూడ్ ఆయిల్ సప్లై స్తంభించి.. ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ఆయిల్ సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్, గ్యాస్ కొరత ఏర్పడ్డ సంగతి తెలిసిందే. రోజు రోజుకు సమస్య తీవ్రతరం అవుతోంది. యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో ఆయిల్, గ్యాస్ ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. అంతేకాదు.. ప్రపంచ వ్యాప్తంగా 20 శాతం నౌకలు ఆయిల్, గ్యాస్ రవాణా చేసే హోర్ముజ్ జలసంధి కూడా మూతపడింది. అమెరికా-ఇరాన్ యుద్ధం, హోర్ముజ్ జలసంధి మూత పడటం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో ప్రతీరోజూ 13 నుంచి 14 మిలియన్ బ్యారెళ్ల క్రూడ్ ఆయిల్ సప్లై నిలిచిపోయిందని ఇంటర్ నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ చీఫ్ ఫాతిహ్ బిరోల్ తెలిపారు. హోర్ముజ్‌ను మళ్లీ తెరవకపోవటం.. నౌకలు ప్రయాణించడానికి ప్రత్యామ్నాయ దారులు లేకపోవటంతో సప్లై మరింత దారుణంగా పడిపోయిందని బిరోల్ అన్నారు. సప్లై నిలిచిపోవటం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆయిల్ నిల్వలు వేగంగా కరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి నెలలో ఐఈఏ, 32 సభ్య దేశాలు కలిసి మార్కెట్లోకి విడుదల చేసిన రికార్డు స్థాయి 400 మిలియన్ బ్యారెళ్ల అత్యవసర చమురు నిల్వలు కూడా పూర్తిగా హరించుకుపోయాయని ఆయన పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

హైదరాబాద్,మే22నేషనలిస్ట్ వాయిస్

:తెలంగాణ విద్యా రంగంలో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను ఈ కీలక బాధ్యతల్లో నియమించింది. అయితే, తన పదవికి నాలుగు నెలల ముందుగానే రాజీనామా లేఖను ప్రభుత్వానికి సమర్పించడం రాష్ట్ర రాజకీయ, విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ విద్యా రంగంపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన అనంతరం ఆకునూరి మురళి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యా సంస్కరణల నివేదిక పూర్తి కావడంతో తన బాధ్యత ముగిసిందని పేర్కొంటూ, తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించారు. విద్యా సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన తొలి విద్యా కమిషన్ చైర్మనే ఇలా అర్ధాంతరంగా తప్పుకోవడంతో, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానాలు, నూతన విద్యా చట్టాల రూపకల్పన ఏ మలుపు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది. ఇంకా నాలుగు నెలల పదవీ కాలం మిగిలి ఉండగానే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ.. తన రాజీనామా విషయమై సీఎం కార్యదర్శికి కూడా ముందస్తు సమాచారం పంపారు. ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన కొన్ని సిఫార్సులు తీవ్ర వివాదానికి దారితీశాయి. ముఖ్యంగా రాష్ట్రంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు మార్కెట్ ప్రమాణాల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని, వాటిని సమీక్షించి 'హేతుబద్ధీకరించాలని' కమిషన్ చేసిన వ్యాఖ్యలపై ఉపాధ్యాయ సంఘాలు భగ్గుమన్నాయి. దీనికి తోడు ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేసి, ఇంటర్ విద్యను కూడా పాఠశాల విద్యలోనే విలీనం చేయాలనే ఆలోచనలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ సిఫార్సులపై ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలతో పాటు ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి. ఏసీ రూమ్‌లలో కూర్చుని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియకుండా ఇలాంటి నివేదికలు ఇచ్చారంటూ ప్రతిపక్ష నేతలు కమిషన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయికి ధీటుగా మార్చాలనే పట్టుదలతో ఉండే ఆకునూరి మురళి.. గతంలో ఏపీ విద్యాశాఖలోనూ కీలక బాధ్యతలు నిర్వహించారు. అయితే తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సుల చుట్టూ ముసిరిన రాజకీయ జగడం, ఉపాధ్యాయ లోకం నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకత, అంతర్గత ఒత్తిళ్ల వల్లే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

మొదటిపేజీ తరువాయి

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

హైదరాబాద్,మే22నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురుకైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్రదాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణలో క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ.12.33 లక్షల కోట్లకు చేరాయి. వ్యవసాయ రంగానికి రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం. రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరిందని, వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ.1.68 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు అందజేశాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రుణ సంస్కృతి తిరిగి పునరుద్ధరించబడింది. ప్రభుత్వ నిర్ణయాల వల్ల బ్యాంకులలో వ్యవసాయ నిరర్థక ఆస్తులు 5.23 శాతం నుంచి 4.71 శాతానికి తగ్గాయి. తెలంగాణలో ఉద్యానవన రంగంతో పాటు ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి అన్నారు. ఈ రంగాలకు బ్యాంకులు పెద్దపీట వేయాలి. పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, సైలోల నిర్మాణానికి బ్యాంకులు ఉదారంగా రుణాలు ఇవ్వాలి. అలాగే రాష్ట్రంలో ఉన్న దాదాపు వెయ్యి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తగిన ఆర్థిక మద్దతు అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించేందుకు, యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు గానూ ప్రభుత్వం రూ.147.91 కోట్ల బ్జడెట్‌ను కేటాయించింది. కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంట రుణాలు అందేలా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి. వీటితో పాటూ పర్యావరణ హితమైన సోలార్ వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ పద్ధతులకు రుణ సదుపాయాన్ని గణనీయంగా పెంచాలని మంత్రి తెలిపారు.

# పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,మే22నేషనలిస్ట్ వాయిస్

సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ÷నాన్స్ - ఎ÷-లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయంగా చెప్పారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు మరియు అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే రుణాల విషయంలో బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని ఆయన చెప్పారు. సంక్షేమం-అభివృద్ధి రెండింటిని జోడెడ్లుగా పరుగులు తీయగలవని ప్రజాప్రభుత్వం చేతల్లో నిరూపించిందని అన్నారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు. నేడు ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధనరంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి విభాగంలోస్థిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మరియు ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సామాజిక భద్రత, బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు. బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏ రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యం. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉపాధికి ఏ రంగం ఎక్కువ దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు. ప్రజాప్రభుత్వం 2047 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పెద్ద కల. తెలంగాణ ప్రస్తుత వృద్ధి రేటు చూస్తుంటే ఇది ఖచ్చితంగా సాధ్యమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2? గా ఉంటే, తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతంతో దూసుకుపోతోందని చెప్పారు. దేశ సగటు తలసరి ఆదాయం ?2.1 లక్షలుగా ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం ?4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఉప ముఖ్యమంత్రి గర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం అత్యంత వేగంగా పూర్తి చేయడంకూడా ప్,ధాన లక్ష్యాలుగా నిర్దేశిరచుకుని ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సేవల రంగాని అధిక అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. హిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణ పంపిణీ యుద్ధప్రాతిపదికన దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ నగరం మహిళలకు వ్యాపార రంగంలో, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల్లో ఎదగడానికి ఎన్నో అవకాశాలను ఇస్తోందని చెప్పారు. నగరంలోని మురికివాడల్లోని యువ మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో త్వరలోనే అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను తీసుకువస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ వంటి వివిధ రంగాలను డిజైన్ చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

# హైదరాబాద్ లో టెస్లా ఇవి కార్ల షోరూం
## మంత్రి శ్రీధర్ బాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్,మే22నేషనలిస్ట్ వాయిస్

ఇవి వాహనాల దిగ్గజ సంస్థ టెస్లా త్వరలో హైదారాబాద్‌లో విక్రయ, సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. శుక్రవారం నాడు ఆ సంస్థ ఇండియా ప్రతినిధులను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో బేటీ అయిన సందర్భంగా తాము ఇక్కడ అమ్మకాలు ప్రారంభించేందుకు ఆసక్తితో ఉన్నటు వెల్లడించారు. విద్యుత్తు వాహనాలు, ఇంటెలిజెంట్ మొబిలిటీ వ్యవస్థలకు అవసరమైన అత్యాధునిక సాంకేతికతలతో కూడిన ఎకోసిస్టంను తెలంగాణాలో అభివృద్ధి చేసినట్టు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. సెమీ కండక్టర్ డిజైన్, ఆటోమొబైల్ సాఫ్ట్ వేర్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డీప్ టెక్నాలజీ రంగాలకు ప్రధాన కేంద్రంగా రాష్ట్రం ఎదిగిందని చెప్పారు. హైదరాబాద్ లో టెస్లా విద్యుత్తు వాహనాల సేల్స్, సర్వీసు సెంటర్లను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన టెస్లా ఇండియా జనరల్ మేనేజర్ శరద్ అగర్వాల్, లీడ్ పబ్లిక్ పాలసీ, బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ రజత్ లను శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. టెస్లా ఇప్పటి వరకు దేశంలో నాలుగు సేల్స్ షోరూంలను ఏర్పాటు చేయగా తదుపరి కేంద్రంగా హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు. టెస్లా కేవలం ఇవి కార్ల కంపెనీ మాత్రమే కాదని, ఎలక్ట్రిక్ వాహనాల సాఫ్ట్‌వేర్, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ), రోబోటిక్స్, బ్యాటరీ టెక్నాలజీలు, అధునాతన తయారీ రంగాల్లో నూతన ఆవిష్కరణలను పరిచయం చేసిన సంస్థగా ఎదిగిందని మంత్రి పేర్కొన్నారు. టెస్లా దీర్ఘకాలిక సాంకేతిక లక్ష్యాలకు తెలంగాణలో ఉన్న ఎకోసిస్టం బాగా సరిపోతుందని ఆయన తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

ఆర్‌బీఐ ఏటా మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో చెల్లిస్తుంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఈ మొత్తం ఊరట కల్పించే అంశం. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డు డైరెక్టర్లు నిర్వహించిన 623వ సమావేశంలో డివిడెండ్ చెల్లింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఈ స్థాయిలో డివిడెండ్ చెల్లించడం ఇదే తొలిసారి. దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, భయాందోళనల ముప్పును సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశ, విదేశీ సెక్యూరిటీలపై వడ్డీ, సేవలపై రుసుములు, కమీషన్లు, విదేశీ మారకపు ద్రవ్యం లావాదేవీలపై లాభం, అనుబంధ సంస్థల నుంచి ప్రతిఫలం రూపేణ ఆర్‌బీఐకు ఆదాయం లభిస్తుంది. కరెన్సీ నోట్ల ముద్రణ, డిపాజిట్లు-రుణాలపై వడ్డీల చెల్లింపులు, సిబ్బంది జీతభత్యాలు-పింఛన్లు, కార్యాలయాల నిర్వహణ ఖర్చులు, ఆకస్మిక పరిస్థితులు- తరుగుదలకు కేటాయింపులు వంటి వ్యయాలు ఉంటాయి. ఈ ఆదాయ, వ్యయాల మధ్య తేడానే మిగులు నిధులుగా వ్యవహరిస్తారు. ఈ మిగులు నిధులను కేంద్రానికి ఏటా బదిలీ చేస్తుంది. ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో ఖజానాకు రూ.3.16 లక్షల కోట్లు సమకూరుతాయని బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది.

మొదటిపేజీ తరువాయి

# పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

న్యూఢిల్లీ,మే22నేషనలిస్ట్ వాయిస్

రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించు కుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది.

మొదటిపేజీ తరువాయి

# అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి

హైదరాబాద్,మే22నేషనలిస్ట్ వాయిస్

రాష్ట్ర ఆర్థిక పురోగతిని పరుగులు పెట్టించేందుకు, ఈ ఆర్థిక సంవత్సరం బ్జడెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన 'రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ' ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కీలక భేటీకి కమిటీ సభ్యులైన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై మంత్రుల బృందం అధికారులతో కలిసి లోతుగా సమీక్షించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించనున్న బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా నిధుల సమీకరణ జరగాలని స్పష్టం చేశారు. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు లీకేజీలను పూర్తిగా అరికట్టాలని, అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆదాయ వనరులను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ముందస్తుగా నిర్దేశిరచుకున్న టైమ్ లైన్ ప్రకారమే అన్ని శాఖల అధికారులు ఆదాయాన్ని పెంపొందించేందుకు శ్రమించాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. అనివార్య కారణాలవల్ల ఈ సమావేశానికి రానటువంటి వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను అధికారులను ఆదేశించారు

మొదటిపేజీ తరువాయి

# కిడ్నీ మార్పిడి చికిత్సల్లో నిమ్స్ ఘనత

దేశంలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో లూథియానా క్రిస్టియన్ కాలేజీలో ఉండగా.. నిమ్స్ మూడో స్థానంలో నిలిచింది. ఈ అరుదైన మైలురాయిని సాధించి కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ 2,000 మందిలో 1,900 మంది అంటే 95? మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవటం విశేషం. 2023 జనవరి నుంచి గడిచిన మూడేళ్ల నాలుగు నెలల్లోనే.. 500 కిడ్నీ మార్పిడిలు చేసి నిమ్స్ రికార్డు నెలకొల్పింది.

మొదటిపేజీ తరువాయి

# భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. రైతన్నలపై ఏదీ

మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రంలో అసైన్డ్ పట్టాలు ఆక్రమించాడని ఆరోపించారు. శంషాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరులు 90 ఎకరాల సీలింగ్ భూమిని తహసీల్దార్, కలెక్టర్ స్థాయిలో ఉత్తర్వులు ఇచ్చి వేల కోట్ల భూమిని దోపిడీ ఎలా చేశారో ఏసీబీ దాడిలో దొరికారు. అయినా కూడా ఇలాంటి వాటిపై రేవంత్ రెడ్డి దృష్టి పెట్టడని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టక రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ధాన్యం కొనుగోళ్లపై చేపట్టిన సమీక్ష తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. డబ్బు సంచుల మీద ఉన్న శ్రద్ధ ధాన్యం సంచుల సేకరణలో లేదని మండిపడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా వడ్లు కొనక 45 రోజుల్లో 10 మంది చనిపోతే ఒక్కరు కూడా చనిపోలేదని సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సిగ్గు లేకుండా అబద్దాలు ఆడుతున్నారు. మంత్రి సొంత జిల్లాలో మహ్మద్ నసీరుద్దీన్ అనే రైతుల ధాన్యం రాశిపైనే మృతి చెందాడన్నారు. జనగామ జిల్లా ఏనెబావిలో కాంటాలు పెట్టడంలేదని కాంగ్రెస్ కార్యకర్తలే ఆందోళన చేరన్నారు. ఇనేక సంఘటనలు జరిగాయన్నారు. ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి, ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు. రాష్ట్రంలో ఇప్పటివరకు 35? ధాన్యం కూడా కొనుగోలు చేయలేదన్నారు. కానీ రేవంత్ రెడ్డి, అతని మంత్రులు 80? కొనుగోలు చేశామని అబద్దాలు చెప్తున్నారని మండిపడ్డారు. రైతుల ఇబ్బందుల మీద అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఊరికైనా పోదాం.. ఎక్కడన్నా మీరు చెప్పినట్లు 80 శాతం పంట కొనుగోళ్లు చేశారని నిరూపిస్తే మేము ఏ శిక్షకైనా సిద్ధమని రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్ విసిరారు. రేవంత్‌లో అగౌరవంగా మాట్లాడే భాష తనకు రాదన్నారు.

# బాలిక విద్యను ప్రోత్సహించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 22 (నేషనలిస్ట్ వాయిస్):**

దళిత బాల బాలికల విద్యను ప్రోత్సహించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంతరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి హాజరై, భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, దళిత బాల బాలికల విద్యను ప్రోత్సహించారని, సంఘసంస్కర్తగా దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. సాహిత్యం, హరికథలు, ఉపన్యాసాల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, బాల్య వివాహాలు, దేవదాసి, జోగిని వంటి దురాచారాలను నిర్మూలించడం కోసం కృషి చేశారని తెలిపారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, మహానుభావులు చూపిన ఆదర్శనీయ మార్గదర్శకాలు ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# భక్తి పారవశ్యంలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ భక్త ప్రహ్లాద బయలు నాటకం







**నారాయణఖేడ్( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి) మే 23**

వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున తరలివచ్చిన భక్తజనాలతో శ్రీ శ్రీ శ్రీ భక్త ప్రహ్లాద బయలు నాటకం కార్యక్రమం భక్తి పారవశ్యంలో ఘనంగా కొనసాగింది. పురాణ గాథలను ప్రత్యక్షంగా చూపించిన కళాకారుల నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎంతో ఆసక్తిగా నాటకాన్ని వీక్షించారు. గ్రామ ప్రజలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ బయలు నాటకం ప్రతి ఒక్కరినీ అలరించింది. “భక్త ప్రహ్లాద” నాటకంలోని ప్రతి సన్నివేశం ప్రేక్షకులను భక్తి భావంలో ముంచెత్తగా, హిరణ్యకశ్యపుడు -- ప్రహ్లాదుడి పాత్రలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయిఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి గ్రామ ప్రజలకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 22 (నేషనలిస్ట్ వాయిస్):**

రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, మండల తహశీల్దార్ మల్లికార్జున్, అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ, ధాన్యం నిల్వలు, రవాణా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, గోదాంలో ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతుండటంతో పాటు హమాలీల సమస్యపై కార్మికులు, రైతుల నుండి ఫిర్యాదులు, హమాలీల కొరత కారణంగా ధాన్యం అన్‌లోడింగ్, లోడింగ్ పనులు ఆలస్యమవుతున్న నేపథ్యంలో కార్మిక శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అవసరమైన హమాలీలను తక్షణమే ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గోదాం ఇన్‌చార్జ్, అధికారులు విధుల పట్ల బాధ్యత యుతంగా వ్యవహరించాలని, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా స్వీకరించి వేగంగా అన్‌లోడింగ్ చేపట్టాలని సూచించారు. ధాన్యం రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా తగిన సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం వస్తున్న ధాన్యం పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని నిల్వ చేయడానికి, అన్‌లోడింగ్ ప్రక్రియను సులభతరం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు వర్షాలు, ఇతర ఇబ్బందుల వల్ల నష్టపోకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోళ్లపై సచివాలయం ఎదుట ధర్నా

### - పండించిన పంటను కొనుగోలు చేయాలి

### - రైతులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే







**ఆదిలాబాద్ జిల్లా మే 22**

**నేషనలిస్ట్ వాయిస్)**


రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, తరుగు పేరిట బస్తాలకు కోత పెట్టడం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సచివాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో టీఆర్ఎస్ చీఫ్ కవితతో పాటు బోథ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుపాల్గొని రైతుల సమస్యలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు.ధర్నా సందర్భంగా టీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో సచివాలయం వద్దకు చేరుకుని రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగించవద్దని డిమాండ్ చేశారు. చేతుల్లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ రైతులకు మద్దతుగా నినాదాలు చేశారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యం చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం కారణంగా రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, పైగా తరుగు పేరిట ప్రతి బస్తాపై కోతలు విధించడం వల్ల మరింత భారంగా మారుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, రైతుల కష్టానికి తగిన గౌరవం ఇవ్వాలంటే ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులు పండించిన పంటను సమయానికి కొనుగోలు చేయకపోతే వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో సచివాలయ పరిసరాలను హోరెత్తించారు. రైతులకు న్యాయం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన టీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ పోరాడుతుందని, ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అన్యాయం జరిగినా సహించబోమని పార్టీ నేతలు స్పష్టం చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల అంశం రాజ కీయంగా కూడా చర్చనీయాంశంగా మారగా, సచివాలయం వద్ద టీఆర్ఎస్ చేపట్టిన ధర్నా రైతు సమస్యలపై మరోసారి దృష్టిని సారించింది. జై కవితక్క

# ఫోన్ చేస్తే .. 10 నిమిషాల్లో ప్రత్యక్షం!

### - పోలవరం విద్యుత్ శాఖ సిబ్బంది ‘మెరుపు’ సేవలు.. ప్రజల జేజేలు

**పోలవరం, మే 22 (నేషనలిస్ట్ వాయిస్):**

సమస్య ఏదైనా.. సమయం ఏదైనా.. ఫోన్ చేసిన పది నిమిషాల్లోనే అక్కడ వాలిపోతున్నారు ఆ సిబ్బంది. కరెంట్ పోయిందని సమాచారం ఇస్తే చాలు, నిమిషాల వ్యవధిలోనే రంగంలోకి దిగి సమస్యను పరిష్కరిస్తున్నారు. పోలవరం మండల కేంద్రంలో విద్యుత్ శాఖ సిబ్బంది అందిస్తున్న వేగవంతమైన సేవలు ఇప్పుడు స్థానికుల నుంచి విశేష ప్రశంసలు అందుకుంటున్నాయి. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్య వస్తే గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉంటుంది. కానీ పోలవరంలో మాత్రం సీన్ రివర్స్ అయింది. ఎక్కడైనా విద్యుత్ లైన్లలో లోపం తలెత్తితే, స్థానికులు ఫోన్ చేసిన వెంటనే లైన్‌మెన్‌తో పాటు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుంటున్నారు. చినుకు పడితే చాలు కరెంట్ తీసేసే రోజుల్లో.. వీరు మాత్రం వర్షాలు, ఈదురు గాలులు వస్తున్నా సరే, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా నిరంతరం గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు. “గతంలో కరెంట్ పోతే ఎప్పుడు వస్తుందో తెలిసేది కాదు. కానీ ఇప్పుడు ఫోన్ చేసిన 10 నిమిషాల్లోనే సిబ్బంది వచ్చి రిపేర్ చేస్తున్నారు. ఇంత వేగంగా స్పందించడం చాలా సంతోషంగా ఉంది.“ అని స్థానిక నివాసితులు తెలిపారు. పైఅధికారుల సమర్థవంతమైన పర్యవేక్షణ, క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావం తోడవడంతోనే ఈ తరహా వేగవంతమైన సేవలు సాధ్యమవుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారుల



సమన్వయంతో సిబ్బంది తమ విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల ఇబ్బందులను తొలగిస్తున్నారు. ప్రజా సేవలో ముందుంటూ, రికార్డు స్థాయిలో స్పందిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందిని స్థానికులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో కష్టపడుతున్న: లైన్‌మెన్: నాగేశ్వరరావు



అలాగే జూనియర్ లైన్‌మెన్లు: రవి, వంశీ మరియు ఇతర సిబ్బందికి పోలవరం ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగులంటే ఇలాగే బాధ్యతగా ఉండాలని స్థానికులు కొనియాడుతున్నారు.

# సుస్థిర సాగుకు పంట మార్పిడి మార్గం

## శాస్త్రవేత్తల పిలుపు

**ఏర్గట్ల, మే 22,(నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)**

ఏర్గట్ల : నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం గుమ్మిరియల్ గ్రామంలో 'రైతు ముంగిట శాస్త్రవేత్తలు' కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏప్రిల్ 29న ప్రారంభమై మే 23 వరకు కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా పంట మార్పిడి ప్రాముఖ్యతపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ?ఈ సందర్భంగా కేవీకే రుద్రూరు శాస్త్రవేత్త డా. ఎం. శ్వేత మాట్లాడుతూ, ఒకే పంటను పదేపదే సాగు చేయడం వల్ల నేలలోని పోషకాలు తగ్గి భూసారం దెబ్బతింటుందని, దీనిని నివారించడానికి పంట మార్పిడి తప్పనిసరి అని వివరించారు. ఈ పద్ధతిని పాటించడం వల్ల తెగుళ్లు మరియు వ్యాధుల ఉధృతి తగ్గడంతో పాటు ఎరువుల వినియోగంపై ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ పర్యావరణానికి హాని కలగకుండా సుస్థిర వ్యవసాయం చేయడానికి ఇది ఉత్తమ మార్గమని, రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యత మరియు మార్కెట్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని సరైన పంటలను ఎంపిక చేసుకోవాలని ఆమె సూచించారు. ?ఈ కార్యక్రమంలో గుమ్మిరియల్ సర్పంచ్ దేశబోయిన జమున సంజీవ్, తల్లాంపూర్ పీఏసీఎస్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఏర్గట్ల మండల వ్యవసాయాధికారి వైష్ణవ్ , గుమ్మిరియల్ వ్యవసాయ విస్తరణాధికారి సాయి సచిన్ మరియు గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



# ఎండ తీవ్రత ప్రాంతాల్లో రోడ్లపై నీళ్లు చల్లించాలి

## 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం,మే22(నేషనలిస్ట్ వాయిస్):**



ఎండ తీవ్రత ప్రాంతాల్లో సింగరేణి యాజమాన్యం రోడ్లపై నీళ్లు చల్లించాలని అలాగే మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ డిమాండ్ చేశారు. శు క్రవారం డివిజన్ లో జరిగిన సమా వేశంలో ఆమె మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ ల పేరుతో అడవులను నరకడం దానికి తగ్గట్టుగా సమ తుల్యాన్ని పాటిస్తూ అడవులను పెంచక పోవటం వల్ల ఎండ తీవ్రత ఉష్ణోగ్రత పెరిగి ప్రజలు వడదెబ్బతో చనిపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మరొకవైపు చెట్లను నరికి ఆ ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం వల్ల సోలార్ ప్లాంట్ తో రామవరం మొత్తం అగ్నిగుండంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం గతంలో 50 డిగ్రీలు ఉష్ణోగ్రత పెరిగినప్పుడు కార్మిక వాడల్లో రోడ్లపై నీళ్లు చల్లేవారని తక్షణమే సింగరేణి యాజమాన్యం స్పందించి కార్మిక వాడల్లోని రోడ్లపై నీళ్లు చల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రామ్ రాకేష్, వాసం బాబు, ఉపతల శీను, గుంజ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో ఏసీబీ దాడులు..

## నర్సాపూర్ విద్యుత్ శాఖ ఏడి రమణారెడ్డి లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

**నర్సాపూర్,మే, 22. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా నర్సాపూర్‌లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సంచలన దాడులు నిర్వహించారు.మెదక్ జిల్లాలో వరుసగా వెలుగుచూస్తున్న అవినీతి ఘటనలు ప్రజల్లో ఆగ్రహం రేకెత్తిస్తున్నాయి. ప్రభుత్వ సేవలు పొందడానికి సామాన్యులు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి మారాలంటే ఇలాంటి అధికారులపై కఠిన చర్యలు తప్పనిసరి అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. నర్సాపూర్ విద్యుత్ శాఖలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీ)గా విధులు నిర్వహిస్తున్న రమణారెడ్డి రూ.25 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు.విద్యుత్ శాఖకు సంబంధించిన ఓ అధికారిక పనిని పూర్తి చేయడానికి ఫిర్యాదుదారుని నుంచి లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, ముందస్తు ప్రణాళిక ప్రకారం అధికారులు ఉచ్చుపన్ని నర్సాపూర్‌లోనే రమణారెడ్డిని పట్టుకున్నారు.లంచం స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడి చేసి నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయన చేతులకు రసాయన పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ వచ్చినట్లు తెలిసింది.ఈ ఘటనతో విద్యుత్ శాఖలో కలకలం రేగింది. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఏసీబీ అధికారులు హెచ్చరించారు. ప్రస్తుతం రమణారెడ్డిని అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.






# తెలంగాణకు మరో మెగా మౌలిక వసతి ప్రాజెక్ట్

## -ఉత్తర భాగానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్-161 కి.మీ. ఆరు వరుసల ఎక్స్‌ప్రెస్‌వేకు రూ.9,362 కోట్ల వ్యయం


## -2029 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం

**సెంట్రల్ డెస్క్, మే, 22. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

హైదరాబాద్ మహానగర అభివృద్ధికి, తెలంగాణ రవాణా రంగానికి మరో కీలక ముందడుగు పడింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రాంతీయ వలయ రహదారి (===) ఉత్తర భాగం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (చీనాూ×) బుధవారం కొత్త టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ప్రాజెక్ట్‌కు వేగం వచ్చింది. సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా తంగడ్‌పల్లి వరకు మొత్తం 161.518 కిలో మీటర్ల మేర ఆరు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించనున్నారు. సివిల్ పనులకే రూ.9,362.4 కోట్ల భారీ వ్యయం అంచనా వేశారు.రెండు ప్యాకేజీలుగా పనులుమొదట ఐదు ప్యాకేజీలుగా ప్రతిపాదించిన ఈ ప్రాజెక్ట్‌ను ఇప్పుడు రెండు ప్రధాన ప్యాకేజీలుగా విభజించారు.

### ప్యాకేజీ -- 1

గిర్మాపూర్ నుంచి సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ వరకు 83.518 కి.మీ. మేర రహదారి నిర్మించనున్నారు. ఈ భాగానికి రూ.4,918.71 కోట్ల వ్యయం అంచనా వేశారు.




### ప్యాకేజీ -- 2

ప్రజ్ఞాపూర్ నుంచి తంగడ్‌పల్లి వరకు 78 కి.మీ. మేర ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతారు.ఈ భాగానికి రూ.4,443. 69 కోట్ల వ్యయం ప్రతి పాదించారు. జూలై 7 వరకు టెండర్ల గడువురెండు ప్యాకేజీలకు విడివిడిగా టెండర్లు ఆహ్వానించిన చీనాూ×, జూలై 7 ఉదయం 11 గంటల వరకు బిడ్లు స్వీకరించనుంది. జూలై 8న సాంకేతిక బిడ్లను తెరవనున్నారు. డిజైన్, బిల్ట్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (ఐదీూ) లేదా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో పనులు చేపట్టే అవకాశం ఉంది.

### గతంలో ఎందుకు నిలిచిపోయింది?

గతేడాది నవంబరులో ఐదు ప్యాకేజీలుగా టెండర్లు పిలిచినా డాక్యుమెంటేషన్ సమస్యల కారణంగా బిడ్లు రాలేదు. దీంతో ప్రాజెక్ట్ ఆలస్యమైంది. అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రణాళికను మార్చి రెండు ప్యాకేజీలుగా కుదించారు. ఇదే సమయంలో ఈ రహదారికి చీఎ-161ూూ నంబరు కేటాయించారు. భారీ స్థాయిలో నిర్మాణాలు === ఉత్తర భాగంలో ఆధునిక ప్రమాణాలతో భారీ నిర్మాణాలు చేపట్టనున్నారు. 44 భారీ వంతెనలు, 127 చిన్న వంతెనలు, 4 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, 44 అండర్‌పాసులు,1,262 కల్వర్టులు, 9 టోల్ ప్లాజాలు, ఈ ఎక్స్‌ప్రెస్ వే మొత్తం 9 ప్రాంతాల్లో జాతీయ, రాష్ట్ర
ం ఎ ా ద ా ం ు ల త్త
అనుసంధానమవుతుంది. భూ సేకరణ వేగవంతం ప్యాకేజీ-1 కోసం 927.84 హెక్టార్లు, ప్యాకేజీ-2 కోసం 886.54 హెక్టార్ల భూమి అవసరమవుతోంది. ఇప్పటికే 70 శాతానికి పైగా భూసేకరణ అవార్డులు ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. 2029 నాటికి పూర్తి లక్ష్యం టెండర్లు ఖరారై లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ జారీ అయిన తర్వాత మూడు సంవత్సరాల్లో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎలాంటి అడ్డంకులు లేకుంటే 2029 నాటికి === ఉత్తర భాగం ప్రజలకు అందుబాటులోకి వచ్చే అవకాశముందిహైదరాబాద్ ట్రాఫిక్‌కు భారీ ఊరట ఈ రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే హైదరాబాద్ చుట్టుపక్కల ట్రాఫిక్ ఒత్తిడి గణ నీయంగా తగ్గనుంది. అంతే కాకుండా పరిశ్రమలు, లాజిస్టిక్స్, రియల్ ఎస్టేట్, వ్యవసాయ రవాణా రంగాలకు కొత్త ఊపు లభించనుంది. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి === కీలక మౌలిక వసతి ప్రాజెక్ట్‌గా మారనుందని అధి కారులు భావిస్తున్నారు.

# జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలి

## -జిల్లా కలెక్టర్ అంకిత్

-అధికారుల ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ప్రజా పాలన విజయవంతం
-కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు
-అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందాలి
-పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు
-ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలి
-ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య
-ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం ఘనంగా నిర్వహణ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే22 (నేషనలిస్ట్ వాయిస్):**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యా చరణలో భాగంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్య క్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, గ్రంథా లయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సంక్షేమ అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, క్షేత్రస్థాయిలో చేపడు తున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందించాలనే లక్ష్యంతో ప్రజా పాలన--ప్రగతి ప్రణా ళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోం దన్నారు. కార్యక్రమం ప్రారంభ దశలో జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలు, వార్డుల్లో పారిశు ద్ధ్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, సంక్షేమ వారోత్సవాలు, ఆరోగ్య శిబిరాలు విస్తృత స్థాయిలో చేపట్టినట్లు తెలిపారు.
గ్రామపంచాయతీలు మండలాలు మున్సిపాలిటీల స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నా యని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు సమిష్టిగా పని చేస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్ద వచ్చన్నారు. ప్రతి శాఖ బాధ్యతా యుతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుం బానికి చేరవేయాలని సూచించారు.
కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా తమ విధానాలు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేస్తే గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందు తాయని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసు కొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ శాఖల, ప్రజా ప్రతినిధుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిం దన్నారు. జూన్ 12న నిర్వ హించనున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ముగింపు ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.
పినపాక ఎమ్మెల్యే పాయం వెంక టేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమ న్వయంతో పనిచేయాలని అన్నారు. మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను ప్రజలకు సమర్థ వంతంగా అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే ప్రధాన లక్ష్య మన్నారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా నిరంతర పర్య వేక్షణతో పని చేయాలని సూచించారు. రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అయితే ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువ అవుతు న్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ప్రయోజ నాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అందరి భాగస్వామ్యంతో అమలు-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 22 (నేషనలిస్ట్ వాయిస్):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి గణపతి, ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, చెన్నూరు, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్లు పద్మ, స్వాతి, సంధ్యారాణి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్లను అర్హత మేరకు లబ్ధిదారులకు లాటరీ పద్ధతిన పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించడం జరుగు తుందని, త్వరలో ప్రభుత్వం 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పింఛనుదారుల జీవన ప్రామాణికరణ ప్రక్రియ కొనసాగుతుందని, నూతన పింఛన్ల కొరకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ప్రారంభిం చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ సాగు ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు దశల వారీగా బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ఎవరికైనా బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని, నిరుపేదలు గౌరవంగా జీవించడం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో అర్హులైన లబ్ధిదారులకు నగదు అందించడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, నీటి సరఫరా లో ఏదైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్య రంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, ప్రాథమిక పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకం త్వరలో ప్రారంభించడం జరుగుతుందని, పిల్లలలో పోషకాహార లోపాన్ని నియంత్రించేందుకు ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని దండేపల్లి, చెన్నూరు మండలం సోమనపల్లి, బెల్లంపల్లి మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసి ఒక్కొక్క పాఠశాల 200 కోట్ల రూపాయల నిధులతో పనులు పురోగతిలో ఉన్నాయని, ఈ పాఠశాలల ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన విద్యను అందిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికి బీమా సదుపాయం కల్పిం చేలా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని, దివ్యాంగుల సంక్షేమంలో భాగంగా దివ్యాం గులకు మోటరైజడ్ వాహనాలు అందిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో పంట మార్పిడి విధానము ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి వ్యాపార, వాణిజ్య పంటలతో పాటు కూరగాయల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, ఈ అంశాలపై రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో బస్తీ దవాఖానాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగు తున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, ఆయా ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. జిల్లా సర్వతో ముఖా భివృద్ధికి సమిష్టిగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 22 (నేషనలిస్ట్ వాయిస్):**



2026-27 విద్యా సంవత్సరానికి గాను కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరించడం జరుగు తుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గా ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. 10 తరగతి వార్షిక పరీక్షలలో 7.0 సి జీపిఎ ఆపై మార్కులు సాధించి కార్పొరేట్ (ఇంటర్) కళాశాలలలో ప్రవేశం పొందగోరు జిల్లాకు చెందిన ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులు ఆన్ లైన్ లో www.telanganaepass.gov.in వెబ్ సైట్ లో మే 20వ తేదీ నుండి జూన్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, 10వ తరగతి మెరిట్ ఆధారంగా సిజిజి ద్వారా ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు మీ- సేవ నుండి పొందిన ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, 5 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, మొబైల్ నెంబర్, ఈ -మెయిల్ ఐడి, 10వ తరగతిలో 7, ఆపైన గ్రేడ్ పాయింట్ (400 పైన) మార్కులు కలిగిన విద్యార్థులు మార్కుల మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బిఎఎస్, హెచ్ పి ఎస్ విద్యార్థులు పాఠశాల, సంబంధిత జిల్లా అధికారి ద్వారా మ్యాపింగ్ చేసుకోవాలని, సిబిఎస్సి విద్యార్థులు జిల్లా అధికారి ద్వారా 10వ తరగతి వివరాలు నమోదు చేసుకోవాలని, సర్టిఫికెట్ (4వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలంగాణలో చదివి ఉండాలి), వసతి గృహ బోనఫైడ్ సర్టిఫికెట్ (ప్రభుత్వ ఎస్సి, ఎస్టి, బిసి వసతి గృహ విద్యార్థులు మాత్రమే) కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాల కోసం జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 22 (నేషనలిస్ట్ వాయిస్):**

జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేసి గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండలం తీగల్ పహాడ్ లోని గోదామును ఏసీఎస్ఓ వేణుగోపాల్, నస్పూర్ మండల తహాశీల్దార్ సంతోష్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతుల కోసం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని గోదాం నిర్వా హకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కార్మిక హక్కుల రక్షణకై పోరాటమే పర్సాకు ఇచ్చే ఘనమైన నివాళి

## -సిపిఎం సీనియర్ నాయకులు రాజారావు-కార్మికవర్గ పోరాటాల దిక్సూచి పర్స

## -పర్సా సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా స్థూపావిష్కరణ సభలో వక్తలు

**భద్రాద్రి కొత్తగూడెం,మే22(నేషనలిస్ట్ వాయిస్):**



కార్మిక హక్కుల రక్షణకై పోరాటాలు ఉధృతం చేయడమే పర్సా సత్యనారాయణకు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు పి రాజారావు అన్నారు. కార్మిక ఉద్యమ నేత వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ ఎమ్మెల్యే పర్స సత్యనారాయణ 11వ వర్ధంతి సందర్భంగా స్థానిక సెవెన్ హిల్స్ దగ్గర నిర్మించిన పర్స స్థూపాన్ని శుక్రవారం రాజారావు ఆవిష్క రించారు. ముందుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో రాజారావు మాట్లాడుతూ

మొదట గుంటూరు జిల్లా నుండి కారేపల్లికి వచ్చి పర్సా అక్కడి గ్రామస్తు లతో పరిచయాలు పెంచుకున్నారు. గ్రామస్థులు పర్సాకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలను కున్నారునీ, మిన్నికంటి పర్వతాలు అనే మిత్రుడు పర్సాకు ఉద్యోగం వచ్చే వరకూ తనింటిలోనే ఆశ్రయం కల్పించాడనీ గుర్తు చేశారు. ఓ రోజున ఆయన పర్సను సింగరేణి హెడ్డాఫీసులో గుమాస్తాగా పనిచేసే దేవూరు శేషగిరిరావుకు పరిచయం చేశాడని అప్పటికే శేషగిరిరావును సింగరేణిలో కమ్యూనిస్టు పార్టీని నిర్మిం చేందుకు సుందరయ్య కొత్తగూడెంకు పంపారనీ గుర్తు చేశారు. ఆయన పరిచయంతో పర్స ఉద్యోగం సంపా దించారు. ఆయనకు కార్మి కోద్యమంతో పరిచయాలు ఏర్పడ్డా యానీ వివరించారు.

నిర్బంధ కాలంలో కార్మికోద్యమ నిర్మాత పర్సా అని సిపిఎం రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు.

1966లో ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు అనే నినాదంతో సాగుతున్న పోరాటంలో భాగంగా పార్టీ నిర్ణయం మేరకు ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారనీ తెలిపారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న పర్స పర్స సత్య నారాయణ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకునేవాడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవి కుమార్ తెలిపారు. తాను ఎక్కడున్నా కార్యకర్తల బాగోగులు యోగక్షేమాలు కోరుతూ ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపే వాడని తెలిపారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభల సందర్భంగా పరస సత్యనారాయణ మాటలు కార్యకర్తలను ఉత్తేజపరిచేవారని ఉద్యమానికి కార్యోన్ముకులుల చేసే విధంగా తన ప్రసంగాలు ఉండేవని తెలిపారు.

ఏపీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ పర్సా తన యావత్ జీవితం కార్మిక ఉద్యమానికి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి అంకితం చేశారని అన్నారు. తన హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సందర్భంలో ప్రజలు ఇచ్చిన డబ్బును కూడా సిఐటియు ఉద్యమానికి విరాళంగా ఇచ్చారని కార్మికు ఉద్యమం పట్ల అంతటి బాధ్యతతో పనిచేశారని గుర్తు చేశారు. నిరుపేద కుటుంబంలో పుట్టి కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగిన పరస తన జీవితాంతం నిరాడంబరంగా జీవించాలని కమ్యూనిస్టు విలువలతో జీవించాడని తెలిపారు. పర్స జీవితం నేటి తరానికి ఆదర్శం అని తెలిపారు.

అధ్యయనం ద్వారానే నాన్న కమ్యూనిస్టు నాయకుడు అయ్యారు

కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసే టప్పుడు అనేక కష్టాలు ఆటుపోట్లను ఎదుర్కొన్నాడని, ప్రభుత్వాల నిర్బంధం లో కూడా బంధించబడ్డాడని అయినా ఏనాడు తాను కుంగి పోలేదని పర్సా సత్య నారాయణ కూతురు లీల తెలిపారు. నిరంతరం అధ్యయనం ద్వారా తనను తాను నాయకుడుగా తీర్చిదిద్దుకొని కార్మిక సమస్యల పట్ల స్పష్టమైన అవగాహనతో పనిచేసే వారని తెలిపారు. అధ్యయనం ద్వారానే కార్మికులకు పాఠాలు నేర్పించ గలమని ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలో ప్రభుత్వ విధానాల అర్థం చేసు కోకుండా కార్మిక వర్గాన్ని కదిలించలేమని చెబుతూ ఉండేవారని అన్నారు. అధ్యయనమే పోరాటానికి పూరికొల్పుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఎజె రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం జ్యోతి అన్నవరపు సత్యనారాయణ నర్సారెడ్డి బ్రహ్మచారి కారం పుల్లయ్య లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధర్మ నబి వీర్ల రమేష్ భూక్య రమేష్ కొండబోయిన వెంకటేశ్వర్లు కోబల్ నిమ్మల వెంకన్న ముదిగొండ రాంబాబు సున్నం గంగ మర్మం చంద్రయ్య యాస నరేష్ తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు మెదక్ జిల్లా క్రీడాకారుడు ఎంపిక

**తూప్రాన్, మే 22. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**



ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో ఈ నెల 24 నుంచి 29 వరకు నిర్వహించనున్న 30వ సబ్ జూనియర్ నేషనల్ బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కు మెదక్ జిల్లా యువ క్రీడాకారుడు రావల్ కోల్ అభిరామ్ గౌడ్ ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమైంది. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయపల్లి గ్రామానికి చెందిన అభిరామ్ గౌడ్ ఇటీవల నిజామాబాద్ జిల్లాలోని 7వ బెటాలియన్‌లో నిర్వహించిన 6వ తెలంగాణ బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచాడు. అతని ఆటతీరు ఆకట్టుకోవడంతో తెలంగాణ రాష్ట్ర బేస్‌బాల్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. జాతీయ స్థాయి పోటీలకు మెదక్ జిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపిక కాగా, వారిలో అభిరామ్ గౌడ్ ఒకరుగా నిలిచాడు. చిన్న వయస్సులోనే రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటుతూ జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభిరామ్ గౌడ్ జాతీయ స్థాయిలోనూ మెరుగైన ప్రదర్శన కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి, మెదక్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని స్థానికులు ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీలో ఏడు కుటుంబాలు చేరిక

వాజేడు (నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్) మే 22

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ఏడు కుటుంబాల ప్రజలు ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ఎడుజర్లపల్లీ గ్రామం నుండి బిజెపి వార్డు మెంబర్ అట్టం సుభద్ర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏడు కుటుంబాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములుగు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ కాంగ్రెస్ పార్టీలోకి కండువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజుసొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు వాజేడు నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ ఎస్కే కాజా వలి చెన్న మోహన్ రావు అట్టం సమ్మయ్య బాలకృష్ణ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరడం

చేగుంట మే 22 ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అట్లూరి లక్ష్మణ్ కి జైత్రం తండా సర్పంచ్ శ్రీ ధరావత్ సుభాష్ నాయక్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేందర్, రమేష్, రాములు, భోజ్య , డి విఠల్ రెడ్డి, బాబియా, కర్తర్, రాజు కలవడం జరిగింది.



# నవజాత శిశువుకు ప్రాణం పోసిన 108 సిబ్బంది

## ధన్వాడ108 అంబులెన్స్ లో ప్రసవించిన మహిళ

## సిపిఆర్ టెక్నిక్ సహాయంతో పసిపాప ప్రాణాన్ని రక్షించారు

## మాతా శిశు అంబులెన్స్ లో వెంటిలేటర్ సహాయంతో మహబూబ్నగర్ కు జిల్లా ఆసుపత్రికి తరలింపు

## 108 సిబ్బందిని అభినందించిన జిల్లా మేనేజర్ సునీల్ కుమార్

నారాయణపేట (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి) మే 22





నారాయణపేట జిల్లా: ధన్వాడ మండల కేంద్రంలోని జయశ్రీ తన రెండో కాన్పు నిమిత్తం దగ్గరలో ఉన్న ధన్వాడ ప్రభుత్వాసుపత్రికి చేరుకుంది, అక్కడ వైద్యులు పరీక్షించి తనకు నెలలు నిండకముందే నొప్పులు ఎక్కువ కావడంతో హుటా హుటిన , దగ్గరలో ఉన్న నారాయణపేట జిల్లా ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో రిఫర్ చేశారు, సమాచారం అందుకున్న సిబ్బంది తక్షణమే ధన్వాడ ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని, నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్న మార్గమధ్యలో చిన్న చట్టం దగ్గర మహిళా అంబులెన్స్ లోనే మగ బిడ్డకు జన్మనిచ్చింది, అప్పుడే పుట్టిన మగ శిశువు పుట్టగానే ఏడవకపోవడం కదలికలు లేకపోవడం గమనించిన ఈఎంటి భరత్ వెంటనే సిపిఆర్ టెక్నిక్స్ సాయంతో ప్రథమ చికిత్స చేస్తూ ఊపిరి పోశాడు, వెంటనే తల్లి బిడ్డను నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు, అక్కడ డాక్టర్ మహేందర్ పరీక్షించి, శిశు పుట్టగానే ఏడవకపోవడం మరియు బరువు తక్కువగా ఉండడం మరియు అత్యవసరం వైద్యం నిమిత్తం కొరకు, నారాయణపేట జిల్లా ఆస్పత్రిలో ఉండే ఉచిత మాత శిశు 108అంబులెన్స్ లో వెంటిలేటర్ సహాయంతో మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం పంపించారు, ఈ సందర్భంగా అత్యవసర సమయంలో ఆపద్బాంధవులుగా, అపర సంజీవని లాగా సేవలు చేస్తున్న 108 సిబ్బందిని, ఈఎంటి భరత్ పైలట్ వెంకటేష్ లను జిల్లా ఆస్పత్రి వైద్యులు మరియు పేషెంట్ బంధువులు అభినందించారు

# రెడ్డిపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

చేగుంట మే 22( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )

రైతులు ఎలాంటి అపోహాలు ఆందోళనలు పెట్టుకోవద్దని ప్రభుత్వం పూర్తిస్థాయిలో రైతుల పక్షాన నిలుస్తుందని కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు, చేగుంట మండలం రెడ్డిపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసి త్వరగా రైస్ మిల్లులకు తరలించాలన్నారు, కేంద్రానికి సంబంధించిన వ్యక్తి తప్పకుండా లారీ వెంటవెల్లి అన్లోడింగ్ త్వరగా అయ్యేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

మహబూబ్నగర్ ( నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్ ) మే 22

టంకర క్లస్టర్ పరిధిలోగల, ప్రజా ప్రతినిధులకీ, రైతు సోదరులకు, గ్రామ పెద్దలకు, పాత్రికేయులకు తెలియజేయునది ఏమనగా రేపు అనగా 22 మే 2026 ఉదయం 8:00 గంటలకి రైతు వేదికకి, మన తెలంగాణ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం పాలెం నుంచి శాస్త్రవేత్తలు, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అను కార్యక్రమాన్ని నిర్వహించడం కోసం రావడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమము యందు మన ప్రాంతంలో మనం సాగు చేసే పంటల సాగు చీడ పీడల నియంత్రణ చర్యలు వంటి అంశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న పంట మార్పిడి వివిధ రకాల పంటల సాగు తో అధిక దిగుబడి వచ్చే అవకాశాలు వంటి అంశాలపై చర్చించటం జరుగుతుంది. కావున దయచేసి మీ యొక్క అమూల్యమయిన సమయాన్ని కేటాయించగలరని కోరుకుంటూ , ఈ కార్యక్రమంలో డాక్టర్ శశిభూషణ్ , డాక్టర్ చరణ్ , ఏ ఈ ఓ టంకర బి గోవింద్ , ఆర్ నాగన్న , సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ పల్లె మోనీ కాలనీ , దీప్తి రఘురాం పెద్ద ధర్ పల్లి, వి కృష్ణయ్య శంకర్ నాయక్ , డిసిసి కార్యదర్శి ఎం కృష్ణయ్య యాదవ్ టంకర , జి తిరుపతయ్య, కే శ్రీనివాస్, బాలకృష్ణయ్య, రామస్వామి మరియు మిగతా రైతులు పాల్గొనడం జరిగింది.



# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన చర్ల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు

వాజేడు (నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్) మే 22

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ్ నాయుడు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించగా, అనంతరం ఎమ్మెల్యే కూడా నూతన చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడైన విజయ్ నాయుడిని శాలువాతో గౌరవించారు.ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

చిన్న శంకరంపేట. మే 22(నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి )

కార్మికులకు కనీస వేతనాలు 20వేల రూపాయలు పెంచడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం చిన్న శంకరంపేట పట్టణ కేంద్రంలోని చేగుంట-మెదక్ రహదారి వివేకానందుని విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి, గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, రమణ, శంభుని రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# తూప్రాన్ మున్సిపల్ కోఆప్షన్‌కు రెండు నామినేషన్లు దాఖలు

## కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ల పోటీ

తూప్రాన్, మే 22. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:

తూప్రాన్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నికల ప్రక్రియలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఇద్దరు మాజీ కౌన్సిలర్లు తమ నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్లు రామునిగారి శ్రీశైలం గౌడ్, మామిడి వెంకటేష్ లు కోఆప్షన్ సభ్యుల పదవికి అధికారికంగా నామినేషన్లు సమర్పించారు. నాచారం దేవాలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్త, నందాల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో అభ్యర్థులు తూప్రాన్ మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అభ్యర్థులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ ఆర్. నాగరాజు గౌడ్, జగ్గన్నగారి దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కోఆప్షన్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



# దోమ కొనుగోలు కేంద్రాల్లో ఖాళీ గన్నీ సంచుల కొరత.. రైతులు తీవ్ర ఇబ్బందులు

## బీఆర్ఎస్ నేతల ఆందోళన

దోమ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 22

దోమ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఖాళీ గన్నీ సంచుల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే సమస్యను పరిష్కరించాలని దోమ మండల బి ఆర్ఎస్ నాయకులు అధికారులను కోరారు. శుక్రవారం మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ గౌడ్, వార్డు సభ్యుడు మైను తదితరులు దోమలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గన్నీ బ్యాగులు లేక రైతులు చెప్పులు అరిగేలా తిరుగుతున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. దోమ, లింగణపల్లి గ్రామాలకు కలిపి ఒకే కొనుగోలు కేంద్రం ఉండగా, రెండు గ్రామాల పరిధిలో దాదాపు మూడు వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. ఇందులో సుమారు 1500 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారని తెలిపారు.దోమ కేంద్రానికి సుమారు 90 వేల ఖాళీ గన్నీ సంచులు అవసరం ఉండగా, ఇప్పటివరకు కేవలం 18 వేల సంచులు మాత్రమే అందాయని పేర్కొన్నారు. అంటే అవసరంలో 25 శాతం మాత్రమే సరఫరా జరిగిందని తెలిపారు. ఇంకా అరవై వేలకుపైగా ఖాళీ సంచులు అవసరమని చెప్పారు.వానాకాలం సమీపిస్తుండగా, కోతల సీజన్ ప్రారంభమై నెలరోజులు గడిచినా ధాన్యం లిఫ్టింగ్ కూడా ఆశించిన స్థాయిలో జరగడం లేదని విమర్శించారు. ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యంలో 25 శాతం కూడా పూర్తిగా లిఫ్ట్ చేయలేదని, మరో వారం రోజుల్లో వర్షాలు ప్రారంభమైతే రైతులు తీవ్ర నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై మాజీ సర్పంచ్ రాజిరెడ్డి జిల్లా డీసీఎంఎస్ మేనేజర్ వెంకట్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడగా, ఖాళీ గన్నీ సంచులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి దోమ మండలంలో డీసీఎంఎస్, ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 16 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు సుమారు 1.60 లక్షల గన్నీ సంచులు మాత్రమే అందినట్లు సమాచారం. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం మండలంలో 12 వేల ఎకరాలకు పైగా వరి సాగు జరిగిందని, మొత్తం రైతులకు దాదాపు ఆరు లక్షల ఖాళీ గన్నీ సంచులు అవసరం ఉంటాయని నాయకులు తెలిపారు.




# బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా కే. సురేందర్ నాయక్ నియామకం

మహబూబ్నగర్ ( నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్ ) మే 22



మహబూబ్ నగర్: బిజెపి ఎస్టీ మోర్చా మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్న కే. సురేందర్ నాయక్ నూతన బాధ్యతలు చేపట్టారు. ఆయనను 'ఎస్టీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్'గా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సురేందర్ నాయక్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ నూతన బాధ్యతలను అప్పగించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, పెద్దలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సోషల్ వేదికగా పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తానని, పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క ప్రజాప్రతినిధికి, పార్టీ పెద్దలకు, తోటి కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# జనసైనికుని కుటుంబానికి రూ 25 వేలు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 22 (నేషనలిస్ట్ వాయిస్)

తాడేపల్లిగూడెం పట్టణంలోని 17వ వార్డుకు చెందిన జనసైనికుడు కోసూరు అప్పలస్వామి మాతృమూర్తి కోసూరి లక్ష్మి ఇటీవల కాలం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సబ్యులకు రూ 30 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసి తన గొప్ప మనస్సును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొవ్వూరు నాగేంద్ర రెడ్డి, బొడ్డు సాయి, వర్తన పల్లి కాశీ, విజ్జు రత్నకుమారి, సజ్జా సుబ్బు, రౌతు సోమరాజు, చేపల రమేష్, మలపాక చిట్టి, ఈదుపల్లి పాపారావు, 17 వార్డ్ జనసేన పార్టీ నాయకులు కొయ్యాన సత్య, పాల గణేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# గౌడ సంఘం రాష్ట్ర నాయకులను సత్కరించిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల మల్లిఖార్జునరావు

తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 22 (నేషనలిస్ట్ వాయిస్)

ఆంధ్రప్రదేశ్ గౌడ సఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నందమూరు గ్రామానికి చెందిన శనగన శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శిగా చిన తాడేపల్లి గ్రామానికి చెందిన చిటికెన శ్రీనివాసరావు ఇటీవల నూతనంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. వీరిని తాడేపల్లిగూడెం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) శుక్రవారం పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వలవల మల్లికార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ సంఘం, పార్టీ తరపున కష్టపడి పనిచేసే నాయకులకు గుర్తింపు ఎల్లప్పుడూ లభిస్తుందని అందుకు నిదర్శనమే శనగన శ్రీనివాస్ గౌడ్, చిటికెన శ్రీనివాసరావు అని ప్రశంసించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్నాల రాంపండు, కిలపర్తి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత నోట్ బుక్ లు పంపిణీ

## - మండల విద్యాధికారి పి బలరాం

దేవరకద్ర మే 22 నేషనలిస్ట్ వాయిస్

రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన నోట్ బుక్ లను దేవరకద్ర మండలంలోని అన్ని పాఠశాలలకు పంపిణీ చేస్తున్నట్లు మండల విద్యాధికారి పి బలరాం శుక్రవారంతెలిపారు. నోట్ బుక్ లను రాష్ట్ర ప్రభుత్వము ఉచితంగా పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు. పాఠశాలలు ప్రారంభం కంటే ముందు నోట్ బుక్కులను పంపిణీ చేయడం వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు నోట్ బుక్ లను అందిస్తున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు.





# పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత

## - జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

## - 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా

## వడ్డేపల్లి చెరువు కట్ట వద్ద స్వచ్ఛత కార్యక్రమం






ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 22 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా శుక్రవారం ఉదయం వడ్డేపల్లి చెరువు కట్ట వద్ద నిర్వహించి న స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొన్నారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో, జీడబ్ల్యూఎంసీ అధికారుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వడ్డేపల్లి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, పర్యాటక శాఖ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పర్యాటక ప్రాంతాల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి పౌరుడు వారంలో కనీసం ఒక రోజు "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాల్లో పాల్గొని నగరాన్ని పరిశుభ్రమైన, హరిత నగరంగా తీర్చి దిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు కేవలం ప్రభుత్వ బాధ్యతగా భావించకుండా ప్రజలు భాగస్వాములుగా మారాలని సూచించారు. వినియోగించిన వ్యర్థాలను రోడ్లపై వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లో వేయడం ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు సహకారం అందించవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించే ప్రాంతాలను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న వడ్డేపల్లి ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి శివాజీ, జిడబ్లుఎంసి సిహెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, మున్సిపల్ అధికారులు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రతకు అల్లాడుతున్న కార్మికులకు సిఐటియు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ





కంచికచర్ల, మే 22 (నేషనలిస్ట్ వాయిస్):

తీవ్రమైన ఎండల నేపథ్యంలో విధి నిర్వహణలో ఉన్న పంచాయతీ కార్మికులకు ఉపశమనం కలిగించేందుకు సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పంచాయతీ ఈఓ చేతుల మీదుగా కార్మికులకు ఈ మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బెజ్జం భూషణం మాట్లాడుతూ, ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయని, ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటుతున్నప్పటికీ కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిరంతరాయంగా విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. అలాగే "సిఐటియు ఎల్లప్పుడూ కార్మికుల పక్షానే నిలబడుతుంది. సిఐటియు జెండా ఎత్తింది కేవలం జీతాల పోరాటాల కోసమే కాదు... కార్మికుడి బతుకు, ఆరోగ్యం, మరియు వారి గౌరవం కోసం. అందులో భాగంగానే వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈరోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాం." అని బెజ్జం భూషణం, సిఐటియు మండల కన్వీనర్ తెలిపారు. ఈ మానవతా కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సుధాకర్, శ్రీనివాసరావు, మాణిక్య రావు, మరియదాసు, విజయ్‌లతో పాటు పలువురు కార్మిక సంఘ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు బ్యాంక్ అధికారులు....

సిర్పూర్ కాగజనగర్ ప్రతినిధి: మే 22 ( నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయం నందు ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం గతంలో ఆన్లైన్లో అప్లై చేసుకున్న అభ్యర్థులకు బ్యాంక్ అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించగా 78 మంది అభ్యర్థులకు గాను 69 మంది హాజరైనారు ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది లబ్ధిదారులను వారి దరఖాస్తులను పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, రోడ్డు రవాణా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది తోపాటు మునిసిపల్ చైర్మన్ షాహిన్ సుల్తానా,తో పాటు స్థానిక కౌన్సిలర్లు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.



# మక్కరైతుల బొక్కబోర్లా కొనుగోళ్లు లేక నానా తంటాలు

నిజామాబాద్,మే22(నేషనలిస్ట్ వాయిస్):

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో మక్కలు, జొన్న రైతుల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జరగాల్సిన కొనుగోళ్లు ముందుకు కదలడం లేదు. అనుమతులు రాకపోవడంతో కొనుగోళ్ల ప్రక్రియనే చేపట్టలేదు. మే 20 నుంచి జొన్న కొనుగోళ్లకు మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే మార్కెట్ యార్డుల్లో నెలల తరబడి పంట ఉత్పత్తులతో రైతులు పడిగాపులు కాస్తూ వేచి చూస్తున్నారు. మక్క రైతుల పరిస్థితి దయనీయంగానే చేరింది. కొనుగోళ్లు తూతూ మంత్రంగా చేపట్టి చేతులు ఎత్తేశారు. రూ.2400 కనీస మద్దతు ధర అన్నది ఎక్కడా అమలు కావడం లేదు. మక్క రైతులు బాధలకు ప్రభుత్వం స్పందించడం లేదు. మార్క్‌ఫెడ్ అధికార యంత్రాంగం చేతులు ఎత్తేసినట్లే కనిపిస్తోంది. కొనుగోళ్ల విషయంపై మౌనం పాటిస్తోంది. ప్రైవేటు కొనుగోళ్లు మినహాయించగా 8లక్షల 65వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 6లక్షల 29వేల 915 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 739 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.అన్ని చోట్ల కేంద్రాలను తెరిచారు. ప్రస్తుతం 653 చోట్ల కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. 86 చోట్ల కొనుగోళ్లు పూర్తయ్యాయి. కామారెడ్డి జిల్లాలో 5లక్షల 11వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు టార్గెట్ పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 3లక్షల 14వేల 589 మెట్రిక్ టన్నులు సేకరించారు. 42వేల 225 మంది రైతుల నుంచి రూ.751.55 కోట్లు చెల్లింపులు పూర్తి చేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 414 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించారు. అన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా 329 కేంద్రాల్లో ప్రస్తుతం కొనుగోళ్లు జరుగుతున్నాయి. 67 చోట్ల కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసేశారు. ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం తప్ప కొనుగోళ్లు జరగక రైతులు కల్లాలవద్దనే పడిగాపులు పడుతున్నారు.

# రిపోర్టర్లకు ద్రోహిగా మారిన శ్రీనివాస్ రెడ్డి

- ఫ్రీలాన్స్ జర్నలిస్టుల అక్రిడేషన్లపై కుళ్ళు కుతంత్రాల ఆరోపణలు
- అక్రిడేషన్ల జారీలో రిపోర్టర్లకు అన్యాయం చేస్తున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి
- తన అనుబంధ యూనియన్, పత్రికల రిపోర్టర్లకు అక్రిడేషన్లు మంజూరు చేసుకుంటున్నారన్న ఆరోపణలు
- అక్రిడేషన్ కమిటీ సభ్యుల అవినీతితో అనర్హులకు అక్రిడేషన్ల జారీ
- అక్రిడేషన్ కార్డులను సైలెంట్ గా కుదించిన సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి
- అర్హత ఉన్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వకుంటే ప్రెస్ అకాడమీ ముందు నిరసనలు
- ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తీరుపై టీజేఎస్ఎస్ ఆగ్రహం

**హైదరాబాద్:నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల వ్యవహారం మరోసారి వివాదాస్పదంగా మారింది. కావాలని జిల్లా అక్రేడ్షన్ కార్డులను, ఫ్రీ లాన్స్ అక్రిడేషన్ కార్డులను పనికిరాని కారణాలు చూపిస్తూ రిజెక్ట్ చేయడంపై తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. రిపోర్టర్లకు ఇటీవల జరుగుతున్న అన్యాయాలపై ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఉన్న శ్రీనివాస్ రెడ్డి వ్యవహార శైలిపై జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. దశాబ్దాలుగా ఫీల్డ్‌లో పనిచేస్తున్న ఫ్రీలాన్స్ రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా, తనకు అనుబంధంగా ఉన్న యూనియన్లు, తనకు సన్నిహితంగా ఉన్న మీడియా సంస్థల వారికే కార్డులు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**అర్హత కాదు... పరిచయాలకే ప్రాధాన్యం..**

అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో పారదర్శకత పూర్తిగా కనుమరుగైందని పలువురు జర్నలిస్టులు మండిపడుతున్నారు. 10 నుండి 20 సంవత్సరాలుగా వార్తల కోసం ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న ఫ్రీలాన్స్ రిపోర్టర్ల దరఖాస్తులను పనికిరాని కారణాలు చూపిస్తూ రిజెక్ట్ చేయడం, అనుభవం లేని వారికి సులభంగా కార్డులు మంజూరు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.ప్రెస్ అకాడమీ కార్యాలయం జర్నలిస్టుల కోసం పనిచేయడం లేదు. కొందరి వ్యక్తిగత అజెండాలకు వేదికగా మారడంతో పాటు ఆర్థిక ఒప్పందాలు చేసుకున్న వారికి అక్రిడేషన్ కార్డులు జారీ చేశారని పలువురు సీనియర్ రిపోర్టర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మాకు జోకితేనే అక్రిడేషన్ కార్డులు అన్నట్టుగా కమిటీలు..**

ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఉన్న శ్రీనివాస్ రెడ్డి తన అనుబంధ యూనియన్‌కు చెందిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు మరింత తీవ్రమవుతున్నాయని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్రిడేషన్ అర్హతల కంటే ఎవరి వర్గానికి వారు అర్హత లేకున్నా ఇప్పించుకోవడం చూస్తుంటే ఇక జీవో ఎందుకని ప్రశ్నించింది. జిల్లా అక్రిడేషన్ కమిటీల వ్యవహారం కూడా ఇలాగే ఉందని దానితో జిల్లాలలో ఉన్న జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని టీజేఎస్ఎస్ ఆవేదన వ్యక్తం చేస్తోంది. అర్హత గల ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇస్తామని ప్రకటన మీద ప్రకటనలు చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరి అర్హతలు ఉన్న వాళ్లకు ఎందుకు రిజెక్ట్ చేశారో తెలపాలని సంఘం డిమాండ్ చేసింది. ఇక ప్రభుత్వ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్న మీడియా ప్రతినిధులకు మాత్రం ఎలాంటి అడ్డంకులు లేకుండా కార్డులు జారీ అవుతున్నాయంటూ ఫ్రీలాన్స్ రిపోర్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**జర్నలిస్టులకు న్యాయం చేయడంలో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందా.?**

రిపోర్టర్లకు న్యాయం చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని దానికి తో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహా ప్రభుత్వ పెద్దలు ఈ వ్యవహారంపై మౌనం పాటించడం పలు అనుమానాలకు తావిస్తోంది. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారిని రోడ్డుపాలు చేస్తోందని విమర్శలు వ్యక్తమవు తున్నాయి. అక్రిడేషన్ కార్డుల జారీలోనే అనేక మెలికలు పెట్టి డమ్మీ చైర్మన్ నియమించినప్పుడే రేవంత్ రెడ్డి సర్కార్ రిపోర్టర్లకు తీవ్ర అన్యాయం చేస్తుందని అర్థమైందని టీజేఎస్ఎస్ పేర్కొంది. మాజీ సీఎం కెసిఆర్ హయాంలో ప్రారంభమైన నిర్లక్ష్యం, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోనూ కొనసాగుతోందని జర్నలిస్టు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ జర్నలిస్టుల పరిస్థితి మాత్రం మారడం లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**హైకోర్టు ఆదేశాలకూ విలువ లేదా.?**

ఫ్రీలాన్స్ జర్నలిస్టుల హక్కుల విషయంలో గతంలో హైకోర్టు స్పష్టమైన సూచనలు చేసినప్పటికీ, వాటిని అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోర్టు మొట్టికాయలు వేసినా, ప్రెస్ అకాడమీ వ్యవహారశైలిలో కనీస మార్పు కూడా కనిపించడం లేదని విమర్శలు వస్తున్నాయి. గత రెండు సంవత్సరాల లోని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి రిపోర్టర్లకు చేసింది శూన్యమని దానికి తోడు ఇప్పుడు అక్రిడేషన్ కార్డుల విషయంలో మరింత అన్యాయం చేస్తున్నారని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం మండిపడుతుంది.



**డమ్మీ చైర్మన్‌లతో జర్నలిస్టుల భవిష్యత్తు చీకట్లోకి..**


ప్రెస్ అకాడమీని బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు, పనికిరాని వ్యక్తులను కీలక పదవుల్లో కూర్చోబెట్టి జర్నలిస్టుల జీవితాలతో ఆడుకుంటు న్నాయనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. "తోటి జర్నలిస్టులకే న్యాయం చేయలేని వ్యక్తులకు ఇలాంటి పదవులు ఎందుకు.? అని జర్నలిస్టు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. క్యాబినెట్ హోదా కలిగిన ప్రెస్ అకాడమీ చైర్మన్ కు అక్రిడేషన్ కార్డు ఎందుకని టీజేఎస్ఎస్ ప్రశ్నిస్తోంది. ఒక చైర్మన్ అక్రిడేషన్ కార్డు తీసుకోవడం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని క్యాబినెట్ హోదా కలిగిన వ్యక్తి అక్రిడేషన్ కార్డును ఆశించడం సిగ్గుచేటని పేర్కొంటున్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టు సంక్షేమం కోరితే వెంటనే ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు తక్షణమే న్యాయం చేయాలని, అక్రిడేషన్ వ్యవస్థలో పారదర్శకత తీసుకు రావాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు సమాన హక్కులు కల్పించాలని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది.

# సంక్లిష్ట ప్లూరల్ వ్యాధికి ఆధునిక చికిత్స

## - వరంగల్ మెడికవర్‌లో విజయవంతమైన శస్త్రచికిత్స

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 22 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

ఊపిరితిత్తులు, ఛాతీ సంబంధిత సంక్లిష్ట వ్యాధుల కు వరంగల్ లోనే అత్యాధునిక చికిత్సలు అందిస్తూ మెడికవర్ ఆస్పత్రి వైద్యులు మరో విజయాన్ని నమోదు చేశారు. ఇటీవల ఒక మహిళకు వీడియో అసిస్టెడ్ థొరాకోస్కోపిక్ సర్జరీ (వాట్స్) ను విజయ వంతంగా నిర్వహించి పూర్తిగా కోలుకునేలా చేశారు. దీనికి సంబంధించి శుక్రవారం ఆసుపత్రి వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం హైపోథైరాయిడిజంతో బాధపడుతున్న మధ్య వయస్కురాలు మూడు నెలలుగా కుడి వైపు ఛాతి నొప్పి, అలసట సమస్యలతో ఆస్పత్రిని ఆశ్రయించారు. ప్రాథమిక పరీక్షల్లో ప్లూరల్ ఎఫ్యూషన్ గుర్తించగా, సీటీ ఛెస్ట్ స్కాన్‌లో కుడి ఊపిరితిత్తి పై భాగంలో ప్లూరల్ థికెనింగ్‌తో పాటు స్వల్పద్రవం ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. రోగి పరిస్థితిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం వైద్య బృందం అత్యాధునిక వాట్స్ శస్త్రచికిత్స నిర్వహించింది శస్త్రచికిత్సలో ఊపిరితిత్తుల వద్ద తీవ్రమైన ప్లూరల్ థికెనింగ్, ఘనమైన అడ్హీషన్లు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం అడ్హీషియోలైసిస్ చేసి, ప్లూరల్ బయాప్సీతో పాటు ద్రవ నమూనాలను పరీక్షల కోసం పంపించారు. హిస్టో పాథాలజీ పరీక్షల్లో ఫారిన్ బాడీ గ్రాన్యులోమా విత్ జెయింట్ సెల్ రియాక్షన్ ఉన్నట్లు తేలింది. అనంతరం వైద్యుల



మల్టీడిసిప్లినరీ బృందం రోగికి యాంటీ ట్యూబర్‌క్యులర్ చికిత్సతో పాటు స్టెరాయిడ్స్ ప్రారంభించింది. చికిత్సకు రోగి మంచి స్పందన చూపడంతో ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు తెలిపారు. క్షయ వ్యాధి కారణంగా వచ్చే ప్లూరల్ సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే ట్రాప్డ్ లంగ్, బ్రోంకోప్లూరల్ ఫిస్టులా, ఊపిరితిత్తుల నష్టం వంటి తీవ్రమైన సమస్యలను నివారించ వచ్చని వైద్యులు సూచించారు. ఈ చికిత్సను ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డా. అభిజన్ ఎస్, మినిమల్లీ ఇన్వేసివ్ థొరాసిక్ మరియు కార్డియోవాస్కులర్ సర్జన్ డా. రవి కిరణ్ ఎం విజయ వంతంగా నిర్వహించినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

# గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

## - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి)

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 22 (నేషనలిస్ట్ వాయిస్)**



గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్, భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) అధ్యక్షతన శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలోగ్రీవెన్స్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థనలను స్వీకరించారు. ఈ సందర్భంగా వలవల మల్లికార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ 14 వారాల నుంచి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి వస్తున్న ప్రతి సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నానని తెలిపారు. ఇంటి నిర్మాణాలు, ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం ముందుగా ప్రయారిటీ ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతోమంది పేదలకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపిస్తున్నారని కొనియాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర అభ్యున్నతికి పూర్తి సహకారం అందిస్తున్నారని ప్రశంసించారు. ముందుగాముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నియోజకవర్గ స్థాయిలో 34 మంది లబ్ధిదారులకు మంజూరైన 16,69,898/- రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకాశపు స్వామి, పట్నాల రాంపండు, కిలపర్తి వెంకట్రావు, శనగన శ్రీనివాస్ గౌడ్, వట్టూరి రాంబాబు, ముప్పిడి రమేష్, చిటికెన శ్రీనివాసరావు,దాసరి కృష్ణవేణి, స్వాతి గణపతి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండల కేంద్రానికి రూ.30 లక్షల నిధులు మంజూరు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 22 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**



ఎల్కతుర్తి మండల కేంద్రంలో మంచినీటి సమస్య లేకుండా ప్రజలకు నిరంతరం తాగు నీటి సరఫరా అందించేందు కు రూ.30 లక్షల నిధులను మంజూరు చేయించిన హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శనిగరపు స్వరూప,వెంకటేష్ మాట్లాడుతూ ఎల్కతుర్తి గ్రామ పంచాయతీకి నిధులు కేటాయించడం ద్వారా ప్రజలకు మిషన్ భగీరథ తాగునీరు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రతి ఇంటికీ రెగ్యులర్‌గా అందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రతి పాదనలను ప్రభుత్వానికి పంపించి నిధుల మంజూరు కు కృషి చేసిన ఎల్కతుర్తి గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య శేషగిరి, ఉప సర్పంచ్ గుడిశాల రాజన్న, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, మిషన్ భగీరథ అధికారులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

# ఖాకీ చాటుకున్న కరుణ

- ఆపదలో ఆదుకున్న హసన్‌పర్తి సీఐ మహేందర్
- చక్రంలో ఇరుక్కున్న చీర..
- ప్రాణాపాయంలో దంపతులు..
- స్వయంగా ఆసుపత్రికి తరలించిన సీఐ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 22 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం గుంటూరు పల్లి గ్రామ పంచాయతీలో రైతులతో సమావేశం ముగించుకుని తిరిగి వస్తున్న హసన్ పర్తి సీఐ మహేందర్ మానవత్వాన్ని చాటుకున్నారు. ఓఆర్ఆర్ సమీపంలో ఏనుమాముల మార్కెట్ నుంచి మిర్చి తీసుకుని ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై గుంటూరుపల్లికి వెళ్తున్న మడిపల్లి పద్మ, వెంకటస్వామి దంపతులకు ప్రమాదం జరిగింది. ప్రయాణిస్తున్న సమయంలో పద్మ చీర వెనుక చక్రంలో ఇరుక్కుపోవడంతో వాహనం అదుపుతప్పి ఇద్దరూ రోడ్డుపై పడిపోయి గాయపడ్డారు.అదే సమయంలో అక్కడి నుంచి వెళ్తున్న సీఐ మహేందర్ క్షతగాత్రులను గమనించి వెంటనే స్పందించారు. గాయపడిన దంపతులను స్వయంగా పోలీసు వాహనంలో ఎక్కించుకుని హసన్ పర్తి ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు.సమయ స్ఫూర్తితో స్పందించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న దంపతులను ఆదుకున్న సీఐ మహేందర్ సేవా తత్పరతపై స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఖాకీ దుస్తుల వెనుక ఉన్న మానవత్వాన్ని ఈ ఘటన మరోసారి చాటిందని ప్రజలు అభినందించారు.





# పాము కాటుతో మహిళ మృతి

- కేసు నమోదు చేసిన హసన్ పర్తి పోలీసులు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 22 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం యెల్లాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర పద్మ (42) పాము కాటు వేయడంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది. హసన్ పర్తి పోలీసుల వివరాల ప్రకారం ఎర్ర పద్మ గత 20 ఏళ్లుగా స్థానిక పేదరిక నిర్మూలన సంస్థలో ఆర్‌వీ రిసోర్స్ పర్సన్‌గా పని చేస్తున్నారు. ఈ నెల 20వ తేదీ సాయంత్రం ఇంట్లో నిద్ర పోతుండగా కోబ్రా పాము ఆమె ఎడమ చేతి మణి కట్టును కాటు వేసింది.కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఆమెను ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, అనంతరం మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని హరిణి ఆసుపత్రికి మార్చారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం ఆమె మృతి చెందింది. మృతురాలి భర్త ఎర్ర రాజు ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిర్వహించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరడంతో, హసన్‌పర్తి ఎస్‌హెచ్‌వో ఏ. మహేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రిలయన్స్ మార్ట్‌లో అధికారులు ఆకస్మిక తనిఖీ

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 22 (నేషనలిస్ట్ వాయిస్)**

తాడేపల్లిగూడెం పట్టణంలోని రిలయన్స్ మార్ట్ లో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి సుందరరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మార్ట్‌లో విక్రయిస్తున్న ఫుడ్ ప్యాకెట్లు, గ్రోసరీ సరుకులు వంటి ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ప్యాకింగ్ తేదీ, ఎక్స్‌పైరీ తేదీ, ఏ.ఆర్.పి వివరాలను తనిఖీ చేశారు. ఆహార పదార్థాలను నిల్వ చేసిన విధానం, గోదాముల పరిశుభ్రతను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరుకులు నిల్వ ఉండేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. నిత్యావసర వస్తువుల సరుకుల ధరల పట్టికను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విక్రయించాలనిఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాలు, గడువు ముగిసిన సరుకులు విక్రయిస్తే ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని చెప్పారు. వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండి, ప్యాకింగ్ తేదీ, నాణ్యత చూసి సరుకులను కొనుగోలు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మార్టులు, షాపుల్లో నిరంతర తనిఖీలు చేస్తున్నామని వివరించారు.





# సిర్పూర్ నియోజకవర్గం మీదుగా గోవులు, పశువుల అక్రమ రవాణాను అరికట్టాలని డి.జి.పి సి.వి.ఆనంద్ ను కోరిన సిర్పూర్ శాసనసభ్యులు

## - డా.పాల్వాయి హరీష్ బాబు..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 22(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా హైదరాబాద్ పట్టణంలోని డి.జి.పి కార్యాలయంలో డి.జి.పి సి.వి.ఆనంద్ ను కలిసి వినతి పత్రం అందజేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.మహారాష్ట్ర మరియు చత్తీస్గడ్ నుండి సిర్పూర్ నియోజకవర్గం మీదుగా హైదరాబాద్ కు గోవులు మరియు పశువుల అక్రమ రవాణా విపరీతంగా పెరిగిపోయిందని, కౌటాలలోని పశువుల వారసంతను అడ్డాగా చేసుకుని పశువుల స్మగ్లర్లు రెచ్చిపోతున్నారని తెలిపారు. ఇంకోవైపు పోలీసులు గోరక్షా దళ సభ్యులను బైండ్ ఓవర్ చేసి పశువుల అక్రమ రవాణాను అడ్డుకుంటే కేసులు పెట్టి రిమాండ్ చేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు.విపరీతంగా పెరిగిన పశువుల స్మగ్లింగ్ ను అరికట్టడానికి 16వ తేదీన కౌటాల పశువుల సంత మూసి వేశారని తెలిపారు. తరువాత ప్రభుత్వం లోని పెద్దల ఒత్తిడి మేరకు 20 వ తేదీన మళ్లీ సంతను ప్రారంభించారని అన్నారు. పోలీసులే దగ్గరుండి పశువుల అక్రమ రవాణాను ప్రోత్సహించడం అన్యాయమని అన్నారు.వెంటనే కౌటాలలోని పశువుల వారసంతను మూసి వేసి పెద్ద ఎత్తున జరుగుతున్న పశువుల స్మగ్లింగ్ ను అరికట్టాలని కోరారు.




# ధాన్యం అన్‌లోడింగా వెంటనే చేయాలి

## బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఆదేశం

**ఆదిలాబాద్,మే22 (నేషనలిస్ట్ వాయిస్)**

వరి ధాన్యం అన్ లోడింగ్ పక్రియను వేగవంతం చేయాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఆదేశించారు. శుక్రవారం తాండూర్ మండల కేంద్రంలోని కార్తికేయ రైస్ మిల్లును తాండూర్ తహసీల్దార్ జ్యోత్స్న తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుంచి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని అధికారులను కోరారు. గోదాములకు తరలించిన వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిలువ చేయాలని, తదుపరి ఆదేశాలు ప్రకారం తరలించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సబ్ కలెక్టర్ వెంట ఆర్ఐ బొలిశెట్టి పద్మజా, రెవిన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన ప్రగతిపై జిల్లా స్థాయి సమీక్ష

## - ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై అధికారుల సమీక్ష






**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 22 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా స్థాయి సమీక్షా సమావేశం శుక్రవారం వరంగల్ హంటర్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, గణేష్, పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తదితరులు హాజరయ్యారు. కార్య క్రమానికి ముందు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. సమాచార శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు విద్యుత్, రెవెన్యూ, బీసీ వెల్ఫేర్, హౌసింగ్, ఉద్యానవన, వ్యవసాయ, పంచాయతీ రాజ్ తదితర శాఖలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రదర్శించాయి. ప్లాస్టిక్ నిషేధం మన వరంగల్ పరిరక్షణ అనే కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ఫీ పాయింట్ ఆకట్టుకుంది. ప్లాస్టిక్ రహిత వరంగల్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కలెక్టర్ సత్య శారద పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలో ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందిస్తోందన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, కళ్యాణలక్ష్మి వంటి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరుతున్నా యని తెలిపారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి, విద్యా రంగ బలోపేతం, సామాజిక భద్రత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా కల్పించే వినూత్న పథకాన్ని ప్రభుత్వం తీసుకురానుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెంపు కోసం కొత్త విద్యా సంవత్సరం నుంచి అల్పాహార పథకాన్ని ప్రవేశ పెట్టనున్నట్లు వెల్లడించారు. పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత కోసం "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని విజయవంతం గా అమలు చేస్తున్నామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలలో 10 కీలక అంశాలపై కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా, ఆరోగ్యం, విద్య, మహిళా–శిశు రక్షణ, రోడ్డు భద్రత, క్రీడా అభివృద్ధి తదితర అంశాలపై అన్ని శాఖల సమన్వయంతో కార్య క్రమాలు కొనసాగు తున్నాయని పేర్కొన్నారు. పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో 136 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయని, 550కు పైగా మార్కులు సాధించిన 103 మంది విద్యార్థులను సన్మానించినట్లు వెల్లడించారు. మెగా జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ లెటర్లు అందజేయగా, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అలాగే జిల్లాలో 427 స్వయం సహాయక సంఘాల కు రూ.28.28 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాల చెక్కులు, వడ్డీ లేని రుణాల పథకం కింద 9,669 మహిళా సంఘాలకు రూ.40.67 కోట్ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌కు సంబంధించిన సావనీర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ ఆనందం, సంబంధిత జిల్లా అధికారులు, మండల తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - వార్డు అధికారులతో జీడబ్ల్యూఎంసీ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్ సమీక్ష





**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 22 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్ ఉప కమిషనర్లు సమ్మయ్య, ప్రసన్నరాణి, బిర్రు శ్రీనివాస్‌లతో కలిసి వార్డు అధికారుల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వార్డు అధికారులు తమ విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా పనిచేయాలని సూచించారు. పన్నుల సేకరణను వేగవంతం చేయడంతో పాటు వీధి దీపాల నిర్వహణ, మంచి నీటి సరఫరా, లీకేజీల నివారణ, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. హార్టికల్చర్ విభాగం ఆధ్వర్యంలో వన మహోత్సవం సందర్భంగా నాటిన మొక్కల సంరక్షణను నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా మొక్కలు ఎండి పోయినట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి తగు చర్యలు చేపట్టాలని సూచించారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్న భవనాలను గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వార్డు అధికారులు ప్రతిరోజు తమ దినచర్య వివరాలను నమోదు చేసి తప్పనిసరిగా అడిషనల్ కమిషనర్ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశంలో గందరగోళం..

## - సర్పంచుల మరియు ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులు వినకుండా వెళ్లిన అధికారులు..

## - వాకౌట్ చెసి నిరసన వ్యక్తం చేసిన సర్పంచ్ లు..




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 22(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా శుక్రవారం రోజున కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా స్థాయి అధికారులతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచులు మరియు కాగజ్ నగర్ మున్సిపాలిటీ, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మొదటగా జిల్లా అధికారులు అరకొర కొద్ది సేపు మాట్లాడిన అనంతరం సర్పంచులు గ్రామాలలో ఉన్న సమస్యల గురించి జిల్లా స్థాయి అధికారులకు విజ్ఞప్తి చేయడానికి కూడా కనీస సమయం ఇవ్వకపోగా గౌరవ సర్పంచ్ లను అవమానించే ధోరణితో వ్యవహరించి మైక్ కట్ చేసి సర్పంచ్ ల నోరు మూసే విధంగా అవమాన పరిచినందుకు గాను సర్పంచులు సమావేశపు గధి నుంచి వాకౌట్ చేసి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపారు ఈ సందర్భంగా డబ్బా గ్రామ సర్పంచ్ సంతోష్ డోంగ్రె మాట్లాడుతూ సర్పంచ్ లు ఎన్నికై ఐదు నెలలు పూర్తి అవుతున్నా గ్రామ పంచాయతీలలో ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఏవిధంగా కూడా ఒక్క రూపాయి నిధులను గ్రామ పంచాయతీల్లో జమచేయక పోగా కేంద్ర ప్రభుత్వం జమచేసినటువంటి పదిహేనవ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు టైడ్ &అటైడ్ గ్రాంట్స్ సాకుతో ఏ ఆక్టివిటీ విభాగంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో ఉంటే అందులో నుంచే బిల్లులు చేసుకోవాలని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు అదే విధంగా ఐదు నెలలు గడుస్తున్నా కానీ సర్పంచ్ లకు గౌరవ వేతనం కూడా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ అధికారులు సర్పంచులకు కనీస గౌరవ మర్యాద లేకుండా వివక్షతో కూడిన ధోరణిలో వ్యవహిస్తున్నారనీ.. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు మళ్ళీ ఏర్పడితే రాబోయే స్థానిక సంస్థల ఎం.పి.టి.సి,జెడ్.పి.టి.సి ఎన్నికల్లో సర్పంచుల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరిస్తూ.. సర్పంచుల న్యాయపరమైన డిమాండ్ లను నెరవేర్చకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు..

ఈ నిరసన కార్యక్రమంలో జిల్లాలోని అన్నీ రాజకీయ పార్టీల మరియు ఇండిపెండెంట్ సర్పంచులు మరియు ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ మంగ్రె ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు

## - ఖచ్చితమైన సమాచారం అందించిన వారికి రూ.50 వేల ప్రోత్సాహక బహుమతి

## - జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి





ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 22 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో లింగ నిర్ధారణ నియంత్రణ చట్టం అమలుపై జిల్లా అప్రాప్రియే ట్ అథారిటీ కమిటీ సమా వేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించారో, ఎలాంటి చర్యలు చేపట్టారో, బాలికల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల పరిస్థితి ఏమిటో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా లింగ నిర్ధా రణ పరీక్షలు నిర్వహించే వారిపై పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆసు పత్రులు, స్కానింగ్ సెంటర్లపై రహస్య డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని అధికారుల ను ఆదేశించారు. చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారి గురించి 6300030940 ఫోన్ నంబర్‌కు లేదా 104, 1098, 181 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గర్భ విచ్ఛిత్తి కోసం అక్రమంగా విని యోగించే కిట్లను విక్రయించే మెడికల్ షాపులపై కూడా ప్రత్యేక తనిఖీలు నిర్వ హించాలని సూచించారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లకు సంబంధించిన ఖచ్చితమైన సమాచా రాన్ని అందించే వారికి రూ.50 వేల ప్రోత్సాహక బహుమతి అందజేయ నున్నట్లు ప్రకటించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచు తామని తెలిపారు. ఇప్పటికే బాలికలు ఉన్న గర్భిణీలపై ప్రత్యేక పర్య వేక్షణ చేపట్టాలని, అనుమానాస్పద గర్భ విచ్ఛిత్తి ఘటనలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సంద ర్భంగా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన మాట్లాడుతూ సంబంధిత శాఖలతో కలిసి రహస్య తనిఖీలు నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. గర్భిణీలతో పాటు వారి కుటుంబ సభ్యులు, సన్ని హితుల ద్వారా కూడా లింగ నిర్ధారణ పరీక్షలు, అక్రమ గర్భ విచ్ఛిత్తులపై సమాచారం సేకరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, కమిటీ సభ్యులు నీతా పనిభట్, సీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ మల్లయ్య, ప్రోగ్రామ్ అధికారి రూబీనా అఫ్రోజ్, డెమో అశోక్ రెడ్డి, మిషన్ శక్తి కోఆర్డినేటర్ కళ్యాణి, హెల్త్ సూపర్వైజర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణం

## - ఆయిల్ మార్కెట్‌లో ప్రమాదకరమైన 'రెడ్ జోన్'

న్యూఢిల్లీ,మే22 (నేషనలిస్ట్ వాయిస్)

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ ఆయిల్ మార్కెట్ త్వరలో తీవ్ర ప్రమాదకరమైన 'రెడ్ జోన్'లోకి ప్రవేశిస్తుందని ఇంటర్‌నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ చీఫ్ ఫాతిహ్ బిరోల్ హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, వేసవి కాలంలో పెరగనున్న డిమాండ్ కారణంగా క్రూడ్ ఆయిల్ సప్లై స్తంభించి.. ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ఆయిల్ సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్, గ్యాస్ కొరత ఏర్పడ్డ సంగతి తెలిసిందే. రోజు రోజుకు సమస్య తీవ్రతరం అవుతోంది. యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో ఆయిల్, గ్యాస్ ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. అంతేకాదు.. ప్రపంచ వ్యాప్తంగా 20 శాతం నౌకలు ఆయిల్, గ్యాస్ రవాణా చేసే హోర్ముజ్ జలసంధి కూడా మూతపడింది. అమెరికా-ఇరాన్ యుద్ధం, హోర్ముజ్ జలసంధి మూత పడటం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో ప్రతీరోజూ 13 నుంచి 14 మిలియన్ బ్యారెళ్ల క్రూడ్ ఆయిల్ సప్లై నిలిచిపోయిందని ఇంటర్ నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ చీఫ్ ఫాతిహ్ బిరోల్ తెలిపారు. హోర్ముజ్‌ను మళ్లీ తెరవకపోవటం.. నౌకలు ప్రయాణించడానికి ప్రత్యామ్నాయ దారులు లేకపోవటంతో సప్లై మరింత దారుణంగా పడిపోయిందని బిరోల్ అన్నారు. సప్లై నిలిచిపోవటం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆయిల్ నిల్వలు వేగంగా కరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి నెలలో ఐఈఏ, 32 సభ్య దేశాలు కలిసి మార్కెట్లోకి విడుదల చేసిన రికార్డు స్థాయి 400 మిలియన్ బ్యారెళ్ల అత్యవసర చమురు నిల్వలు కూడా పూర్తిగా హరించుకుపోయాయని ఆయన పేర్కొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల ముఠా బట్టబయలు

## - 5.45 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం

## ఇద్దరు నిందితులపై కేసు నమోదు.






కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 22(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్న నేపథ్యంలో సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్ సమీపంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో 5.45 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. శుక్రవారం సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్ఐ విక్రమ్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి మొత్తం 68 కిలోల (152 ప్యాకెట్లు) పత్తి విత్తనాలు లభించాయి. ఒక్కో ప్యాకెట్‌లో సుమారు 450 గ్రాముల చొప్పున విత్తనాలు ఉండగా, వాటిపై ప్రభుత్వ ఆమోదిత వివరాలు,క్యూ ఆర్ కోడ్, హాలోగ్రామ్, లాట్ నెంబర్ వంటి గుర్తింపులు లేకపోవడం గమనించారు. దీంతో వెంటనే వ్యవసాయ శాఖ అధికారి ఆనందరావుకు సమాచారం అందించగా, ఆయన పరిశీలించి వాటిని నకిలీ పత్తి విత్తనాలుగా నిర్ధారించారు. అనంతరం పంచనామా నిర్వహించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై ఆసిఫాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ అశోక్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టగా,గత రెండు నెలలుగా సిర్పూర్ మండల పరిధిలో సుమారు 6.75 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను లాభాపేక్షణతో రైతులకు సరఫరా చేయాలనీ తీసుకరాగా, నిందితుడు ఎా2 నైతం జంగు ఇంటి వద్ద మరో (1100 ప్యాకెట్స్) 4.90 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోగా, మొత్తం 5.45 క్వింటాళ్ళ నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం పరుచుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

**కేసులో నిందితుల వివరాలు:**

ఎా1) మంగునాథ్ వా/శీ సమందరనాథ్, వయస్సు: 64 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: జూనపాని, మధ్యప్రదేశ్. ప్రస్తుతం: ఇంద్రవెల్లి, ఆదిలాబాద్ జిల్లా.

ఎా2) నైతం జంగు వా/శీ నానాజీ, వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: మేస్త్రి, నివాసం: సిర్పూర్ (యు), కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా.

ఎా1, ఎా2 లను అరెస్ట్ చేసి, రిమాండ్ పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ నకిలీ విత్తనాలు పట్టుకోవడంలో కృషి చేసిన డీఎస్పీ అశోక్ , ఎస్సై విక్రమ్ , కానిస్టేబుల్స్ నాగేంద్రబాబు, నాగేంద్ర లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ అనుమతులు ఉన్న విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. నకిలీ విత్తనా ల సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లో గాని, డయల్ 100 ద్వారా గాని తెలియజేయాలని కోరారు.

# పెరుగుతున్న ఎండల తీవ్రత

## - వడదెబ్బతో భూపాలపల్లిలో నలుగురు మృతి

వరంగల్,మే22 (నేషనలిస్ట్ వాయిస్)

తెలంగాణలో ఎండలు రోజురోజుకీ మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నిప్పులకొలిమిలా మారింది. భూపాలపల్లిలో వడదెబ్బతో ఒక్కరోజే నలుగురు మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. రేగొండ మండలం భాగిర్తిపేటకు చెందిన యాకూబ్(45), మొగుళ్లపల్లి మండలం పోతుగల్లుకు చెందిన సక్కమ్మ(59), చిట్యాల మండలం చల్లగరిగేకు చెందిన పోషయ్య, కాటారం మండలం శంకరంపల్లికి చెందిన సమ్మక్క(65) వడదెబ్బ బారినపడి ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఒక్కరోజే 22 మంది వడదెబ్బతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొమ్మిది మంది వడదెబ్బ బారినపడి మరణించడం ఆందోళన కలిగిస్తోంది. భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్నం సమయంలో బయటకు రావడానికి కూడా ప్రజలు భయపడుతున్నారు. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ మరణాలు కూడా పెరుగుతున్నాయి. తీవ్రమైన ఎండలతో చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పనులు చేసే కార్మికులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

# ఎవరెస్ట్ పర్వాతారోహణలో విషాదం

## కిందకు వస్తున్న క్రమంలో ఇద్దరు భారతీయుల మృతి

న్యూఢిల్లీ,మే22 (నేషనలిస్ట్ వాయిస్)

ఎవరెస్ట్ పర్వత శిఖరంపై విషాదం చోటుసేసుకుంది. పర్వతారోహణ ముగించుకుని కిందకు దిగివస్తుండగా ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్టు నేపాల్ అధికారులు ప్రకటించారు. మృతులను అరుణ్‌కుమార్ తివారీ, సందీప్ అరేగా గుర్తించారు. ఎవరెస్ట్ శిఖరం దిగుతుండగా సందీప్ అరే తీవ్రంగా అలసిపోయారని, ఆయనను కాపాడేందుకు గైడ్స్ ప్రయత్నించినప్పటికీ ప్రాణాలను కాపాడలేకపోయారని ఎక్స్‌పెడిషన్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ సెక్రటరీ జనరల్ రిషి భండారి తెలిపారు. గురువారం సాయంత్రం 5.30 గంటల సమయంలోనే మరో పర్వతారోకుడు అరుణ్ తివారీ కూడా ఎవరెస్ట్ నుంచి కిందకు దిగుతూ హిల్లరీ స్టెప్ వద్ద తీవ్రంగా అలసిపోవడంతో నలుగురు గైడ్స్ ఆయనకు సాయం చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని చెప్పారు. క్యాంప్-2 వద్ద ఆయన కన్నుమూసినట్టు వివరించారు. ఎవరెస్ట్ శిఖరాన్ని గత బుధవారంనాడు విజయవంతంగా 274 మంది అధిరోహించారు. ఒకోరోజు అత్యధిక సంఖ్యలో ఎవరెస్ట్ అధిరోహించిన బృందంగా కూడా వీరు రికార్డు నెలకొల్పారు. ఇందులో సందీప్ అరే కూడా అన్నారు.




# వివాదంగా త్రిభాషా విధానం

## మూడు భాషలు తప్పనిసరి చేయడంపై సవాల్

## సుప్రీంలో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు

న్యూఢిల్లీ,మే22 (నేషనలిస్ట్ వాయిస్)

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తొమ్మిదో తరగతి విద్యార్థులకు మూడు భాషల బోధనను తప్పనిసరి చేస్తూ తీసుకువచ్చిన నూతన విద్యా విధానం ఇప్పుడు న్యాయ వివాదానికి దారితీసింది. బోర్డు తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తరపున దాఖలైన ఈ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ప్రస్తావించారు. విద్యా సంవత్సరం మధ్యలో అకస్మాత్తుగా తొమ్మిదో తరగతి నుంచి మూడు భాషలను తప్పనిసరి చేయడం వల్ల విద్యార్థులపై తీవ్రమైన మానసిక, విద్యాపరమైన భారం పడుతుందని రోహత్గి కోర్టుకు వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా విధానానికి ఇది పూర్తిగా భిన్నంగా ఉందని, దీనివల్ల అటు విద్యార్థుల్లో, ఇటు విద్యాసంస్థల్లో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై త్వరితగతిన విచారణ జరపాలని ఆయన ధర్మాసనాన్ని అభ్యర్థించారు. జాతీయ విద్యా విధానం (ఔఇఖ) సిఫార్సుల మేరకు సీబీఎస్ఈ విద్యా చట్రంలో మార్పులు చేస్తూ,9, 10 తరగతుల్లో విద్యార్థులు కచ్చితంగా మూడు భాషలను అందులో రెండు భారతీయ భాషలను చదవాలనే నిబంధనను తీసుకు వచ్చింది. అయితే, తగిన ముందస్తు ప్రణాళిక లేకుండా, కోర్సుల మధ్యలో ఈ నిబంధనను రుద్దడం సమంజసం కాదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ వాదనలను పరిశీలించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం, ఈ పిటిషన్‌పై వచ్చే వారం సమగ్ర విచారణ జరిపేందుకు అంగీకారం తెలిపింది. ఈ విచారణపై దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ పాఠశాలలు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉత్కంఠ నెలకొంది.

# ఉప్పల్ స్టేడియంలో చెలరేగిన సన్‌రైజర్స్

## నిర్ణీత 20 ఓవర్లలో 255 పరుగుల భారీ స్కోర్





ఐపీఎల్ 2026లో మరో భారీ స్కోర్ నమోదైంది. ఉప్పల్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరుగుతోన్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 255 పరుగులు చేసింది. ఆర్సీబీకి 256 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. హైదరాబాద్ బ్యాటర్ల ధాటికి ఆర్సీబీ బౌలర్లు పూర్తిగా చేతులెత్తేశారు. ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అభిషేక్ శర్మ(56; 22 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సులు), ఇషాన్ కిషన్(79; 46 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులు), హెన్రిచ్ క్లాసెన్(51; 24 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సులు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. భారీ షాట్లతో బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఆఖరిలో వచ్చిన నితీశ్ కుమార్ రెడ్డి(29?; 12 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సులు) దూకుడుగా ఆడాడు. ట్రావిస్ హెడ్(26) మరోసారి విఫలమయ్యాడు. ఆర్సీబీ బౌలర్లలో రసిక్ సలామ్ దార్ 2, సుయాశ్ శర్మ, కృనాల్ పాండ్య తలొక వికెట్ పడగొట్టారు.





## బీహార్‌కు ఓ జట్టు ఉండాల్సిందే వేదాంత ఛైర్మన్ అనిల్ అగర్వాల్


పాట్నా,మే22(ఆర్ఎన్ఎ):ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. బిహార్‌కు చెందిన ఈ 15 ఏళ్ల కుర్రాడు సంచలన ఆటతో ఆకట్టుకుంటున్నాడు. ఇలాంటి ఆటగాడు వచ్చిన బిహార్‌కూ ఓ ఐపీఎల్ జట్టు ఉండాలని బిలియనీర్ అనిల్ అగర్వాల్ వెల్లడించారు. భారత్‌లోనే అతిపెద్ద కార్పొరేట్ సంస్థల్లో ఒకటైన వేదాంతా గ్రూప్‌నకు ఆయన ఛైర్మన్. పట్నాలో 1954లో ఆయన జన్మించారు. సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టు వైరల్‌గా మారింది. బిహార్ నుంచి అద్భుతమైన క్రికెటర్లు వస్తున్నారని అందులో పేర్కొన్నారు. 'ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మాదిరిగా బిహార్ కూడా అద్భుతమైన జట్టును కలిగి ఉండటానికి అర్హత ఉందని మీకు అనిపించడం లేదా? బిహార్ గడ్డ ఎంతో మంది నాణ్యమైన క్రికెటర్లను దేశానికి అందించింది. పట్నాలో జన్మించిన ఇషాన్ కిషన్ వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ సాధించాడు. సమస్తిపుర్ నుంచి వచ్చిన వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ అరంగేట్రంలోనే రికార్డులు సృష్టించాడు. సకిబ్ హుస్సేన్ (ఎస్ఆర్‌హెచ్) గోపాల్‌గంజ్‌లోని ఓ సాధారణ కుటుంబానికి చెందిన ప్లేయర్. ఇలాంటివన్నీ చూసినప్పుడు నాకు ఒకటే అనిపించేది. ఎందుకు క్రికెట్‌లో బిహార్‌కు గుర్తింపు రావడం లేదు? బిహార్ యువత ప్రతి రంగంలోనూ రాణించేలా అవకాశాలు కల్పించడం. మన క్రీడాకారులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహం అందించేలా చేయడం నా చిరకాల స్వప్నం. బిహార్ నుంచి వచ్చే జట్టు ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుగా నిలుస్తుందన్న పూర్తి విశ్వాసం నాకుంది' అని అనిల్ అగర్వాల్ పోస్టు పెట్టారు. నాలుగేళ్ల కిందట రెండు ఫ్రాంచైజీలు అదనంగా వచ్చిన సంగతి తెలిసిందే. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ అడుగు పెట్టాయి. ఇప్పటికే ఐపీఎల్ మార్కెట్ విలువ భారీగా ఉంది. దీంతో కొత్త ఫ్రాంచైజీలకు అవకాశం ఇవ్వాలనే డిమాండ్లూ వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి ఒకటి, నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి ఒక ఫ్రాంచైజీకి అనుమతి ఇవ్వాలని పలువురు కోరారు. ఇప్పుడు బిహార్‌కు చెందిన బిలియనీర్ నేరుగా రంగంలోకి దిగడంతో ఐపీఎల్ మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.



## ఐపిఎల్‌కు విజయ్ శంకర్ టాటా

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌కు కూడా వీడ్కోలు పలుకుతున్నట్లు శుక్రవారం అధికారికంగా ప్రకటించాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన బీసీసీఐ, ఫ్యాన్స్, భారత క్రికెట్ జట్టుకు ధన్యవాదాలు తెలిపాడు. కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. 'క్రికెటే నా జీవితం. పదేళ్ల వయసులో మొదలైన క్రికెట్ ప్రయాణం 25 ఏళ్ల తర్వాత ఈ స్థాయికి చేరింది. టీమిండియాలో ఆడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలోనే అత్యంత గర్వకారణమైన క్షణం' అని పేర్కొన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో తమిళనాడు తరఫున విజయ్ శంకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌తో పాటు, మీడియం పేస్ బౌలింగ్‌తో జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. ఈ నిలకడైన ఆటతీరే అతడికి జాతీయ జట్టులో చోటు సంపాదించి పెట్టింది. 2018లో శ్రీలంకలో జరిగిన నిదహాస్ ట్రోఫీ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన శంకర్.. ఆ తర్వాత వన్డేల్లోనూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. విజయ్ శంకర్ తన క్రికెట్ కెరీర్‌లో 12 వన్డేలు, 9 టీ20 మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు.విజయ్ శంకర్ కెరీర్‌లో అత్యంత కీలకమైన ఘట్టం 2019 వన్డే ప్రపంచ కప్. అప్పట్లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అంబటి రాయుడును పక్కన పెట్టి మరీ సెలక్టర్లు విజయ్ శంకర్‌ను ప్రపంచ కప్ జట్టులోకి ఎంపిక చేశారు. ఆ సమయంలో చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్.. అతడిని 'త్రీ డైమెన్షనల్' ప్లేయర్‌గా అభివర్ణించాడు. అప్పట్లో ఆ మాట క్రీడా వర్గాల్లో పెద్ద సంచలనంగా మారింది. ఆ టోర్నీలో విజయ్ పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో వేసిన తొలి బంతికే వికెట్ తీసి రికార్డు సృష్టించాడు. అయితే ఆ తర్వాత కాలి వేలి గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. ఆ తర్వాత జాతీయ జట్టులోనూ చోటు కోల్పోయాడు. ఐపీఎల్‌లో విజయ్ శంకర్ చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ముఖ్యంగా గుజరాత్ టైటాన్స్ జట్టు టైటిల్ గెలవడంలో, తర్వాతి సీజన్‌లో రన్నరప్‌గా నిలవడంలో విజయ్ శంకర్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరిగా సీఎస్కే తరఫున ప్రాతినిధ్యం వహించాడు. కాగా ఈ సీజన్‌లో అతడిని ఎవరూ కొనుగోలు చేయలేదు. దేశీయ క్రికెట్‌లో కూడా విజయ్ శంకర్ ప్రదర్శన ఆకట్టుకునేలా సాగింది. 77 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 4,253 పరుగులు, 13 సెంచరీలు నమోదు చేయడంతో పాటు 43 వికెట్లు పడగొట్టాడు. లిస్ట్-ఏ, టీ20 ఫార్మాట్లలోనూ బ్యాట్, బంతితో తన ముద్ర వేశాడు. ఇప్పుడు అతని కొత్త ప్రయాణం ఎలా ఉండబోతోందో చూడాల్సి ఉంది.

# సూర్య కరుప్పు..రికార్డు కలెక్షన్లు




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్క్‌ను దాటేసి మొత్తం రూ.207 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో ఇది సూర్య కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లో అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సూర్య కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాలు వచ్చినా, ఈ స్థాయిలో భారీ ఓపెనింగ్స్‌తో పాటు స్థిరమైన వసూళ్లు రావడం అభిమానులను మరింత ఆనందంలో ముంచెత్తుతోంది. ముఖ్యంగా తమిళనాడులో సినిమా అద్భుతమైన రన్ కొనసాగిస్తుండగా, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా మంచి స్పందన లభిస్తోంది. వీకెండ్ తర్వాత కూడా వసూళ్లు బలంగా కొనసాగడం సినిమాకు ఉన్న బలమైన మౌత్ టాక్‌ను సూచిస్తోంది. ఇప్పుడు ట్రేడ్ విశ్లేషకుల దృష్టి మొత్తం సినిమా తదుపరి లక్ష్యంపై పడింది. ప్రస్తుతం 'కరుప్పు' రూ.300 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తోందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే స్పీడ్ కొనసాగితే సూర్య కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్‌లో కూడా మరో భారీ గ్రాసర్‌గా ఈ చిత్రం చరిత్ర సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం అందించారు.




# పెద్ది నుంచి హెల్లల్లల్లో.. సాంగ్ ప్రోమో విడుదల

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' పై రోజురోజుకీ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ క్రీడా ప్రధాన కథా చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. రేపు భోపాల్‌లో భారీ స్థాయిలో సంగీత వేడుక జరగనున్న నేపథ్యంలో చిత్రబృందం అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లలో' అనే పాటకి సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. ఇందులో రామ్ చరణ్, శృతి హాసన్ స్టెప్పులకి ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇచ్చాయి. ఫుల్ సాంగ్ మార్చి 23న రానుంది. ఈ పాటకు ప్రముఖ గేయరచయిత అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని సమకూర్చారు. ఆయన సంగీతం అంటేనే ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. అందులోనూ ఇది ప్రత్యేక గీతం కావడంతో ఈ పాటపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రేపు జరగనున్న సంగీత వేడుకలో ఈ పాటను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఈ పాటలో ఇంకో కథానాయిక కూడా కనిపించనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఆమె ఎవరు అన్న విషయం మాత్రం చిత్రబృందం ఇంకా రహస్యంగానే ఉంచింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలో శివరాజ్ కుమార్, జగపతి బాబు, బొమన్ ఇరానీ, దివ్యేందు శర్మ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ నిర్మిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రం ఇప్పుడు ప్రత్యేక గీతం వార్తతో మరింత చర్చనీయాంశంగా మారింది.

# కంగనా మెడలో నల్లపూసల గొలుసు



మరోమారు వార్తల్లో కంగనా రనౌత్ బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. అయితే ఈసారి ఆమె సినిమా, రాజకీయ వ్యాఖ్యలు లేదా వివాదాల కారణంగా కాదు. ఒక చిన్న వీడియో క్లిప్ కారణంగా ఆమె పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. గురువారం సాయంత్రం నుంచి కంగనాకు సంబంధించిన ఓ వీడియో ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతుండగా, అది అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. వైరల్ అవుతున్న ఆ వీడియోలో కంగనా తన వ్యక్తిగత భద్రతా సిబ్బందితో కలిసి ఒక ప్రాంతం నుంచి బయటకు వస్తూ కనిపించింది. ఆమె ఎప్పటిలాగే సింపుల్‌గా, హుందాగా కనిపించినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించిన అంశం మాత్రం ఆమె మెడలో కనిపించిన నల్లపూసల గొలుసు ఇప్పుడు చర్చకు దారితీసింది. సాధారణంగా హిందూ సంప్రదాయంలో వివాహిత మహిళలు ధరించే ఈ మంగళసూత్రం కంగనా మెడలో కనిపించడంతో నెటిజన్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.కంగనా ఇప్పటివరకు తన పెళ్లికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అంతేకాకుండా గతంలో కూడా ఆమె తన వ్యక్తిగత జీవితాన్ని చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా మంగళసూత్రంతో కనిపించడం ఇప్పుడు అనేక ప్రశ్నలకు దారితీసింది. వీడియో సోషల్ మీడియా ఎ÷–లాట్‌ఫామ్‌లలో వైరల్ కావడంతో కామెంట్ల వరద మొదలైంది. 'కంగనా ఎవరికీ చెప్పకుండా పెళ్లి చేసుకుందా?', 'సీక్రెట్ వెడ్డింగ్ జరిగిపోయిందా?', 'మెడలో ఉన్న మంగళసూత్రం వెనుక అసలు కారణం ఏమిటి?' అంటూ నెటిజన్లు వరుస ప్రశ్నలు వేస్తున్నారు. మరికొందరు మాత్రం ఇది ఏదైనా సినిమా షూటింగ్ కోసం లేదా ఫోటోషూట్‌లో భాగంగా ధరించి ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు.

# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఐశ్వర్యారాయ్



సందడిగా జరిగే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఐశ్వర్యారాయ్ ఎప్పుడూ హైలైట్‌గా నిలుస్తుంటారు. అయితే ఈసారి ఆమె ఈ వేడుకకు హాజరుకావడం లేదంటూ కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. వీటికి చెక్ పెడుతూ ఈ బ్యూటీ తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరారు. దీంతో కేన్స్‌లో చివరిరోజు ఐశ్వర్య సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. ఒక ప్రముఖ బ్రాండ్ తరఫున ప్రతి ఏటా కేన్స్ రెడ్ కార్పెట్‌పై హొయలొలికించే ఐశ్వర్య ఈసారి ప్రచార చిత్రాల్లో కనిపించకపోవడంతో రూమర్స్ మొదలయ్యాయి. ఆమెకు బదులుగా ఈసారి బాలీవుడ్ నటి అలియా వెళ్లారంటూ కథనాలు వచ్చాయి. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. తాజాగా ఆమె ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించడంతో వాళ్లు సంబరపడుతున్నారు. ఈసారి ఈ కేన్స్ క్వీన్ ఎలాంటి లుక్స్‌తో మెస్మరైజ్ చేయనున్నారో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటిసారి 2002లో కేన్స్‌కు వెళ్లిన ఐష్.. అప్పటినుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేకమైన దుస్తులతో మెరుస్తూనే ఉన్నారు. గతేడాది కూడా భారతీయత ఉట్టిపడేలా చీరతో వచ్చిన ఆమె.. నుదుటిన సింధూరంతో అందరి దృష్టిని ఆకర్షించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు కేన్స్ వేదికగా తన లుక్‌తో మద్దతు ఇచ్చి సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు.




# వినాయక చవితికి జైలర్-2 ?

'టైగర్ కా హుకుం'.. అంటూ ముత్తువేల్ పాండియన్‌గా మరోమారు బాక్సాఫీస్ బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు రజనీకాంత్. ఆయన 'జైలర్'లో ఇదే పాత్రతో అందర్నీ అలరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ విజయవంతమైన సినిమాకి కొనసాగింపుగా 'జైలర్ 2' సిద్ధమైంది. నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మించింది. మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్ తదితరులు ప్రత్యేక పాత్రలు పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాని వినాయక చవితి సందర్భంగా సెప్టెంబరు రెండో వారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. దీని కోసం రెండు తేదీల్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనికి తగ్గట్లే ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్ని వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రానికి అనిరుధ్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తిక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656